Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 22 పేజీలు 8 వెల : 5 బుధవారం 09 జూలై 2025

ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



2లో..

## భద్రాచలం ఇవో రమాదేవిపై

# ఎపిలో దాడి

పురుషోత్తమపట్నం భూ ఆక్రమణదారుల ముష్కర దాడి

హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు



వెంటనే నిర్మాణాలు చేపట్టాలి

స్థల కేటాయింపు దారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

# అమరావతిలో అనుమతుల్లో జాప్యం లేదు

అమరావతి:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల నిర్మాణాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక సమీక్ష నిర్వహించారు. రాజధానిలో వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హోటళ్లు, కార్యాలయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం కేటాయించిన స్థలాల్లో ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందనే దానిపై చర్చించారు. ఈ సమీక్షకు ఆయా సంస్థల అధినేతలు, ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. కాగా, ఎవరు ఏ సమయంలో తమ నిర్మాణాలు మొదలు పెడతారు, ఎప్పటికి పూర్తి చేస్తారనే అంశంలో నేరుగా ఆయా సంస్థల యజమానులతో సీఎం మాట్లాడారు. ఇప్పటి వరకు రాజధానిలో 72 సంస్థలకు 947 ఎకరాలను సీఆర్‌డీఏ కేటాయించింది. స్థలాలు పొందిన వారిలో స్కూళ్లు, బ్యాంకులు, యూనివర్సిటీలు, హోటళ్లు, హెల్త్ కేర్ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, మత సంస్థలు, ఐటీ-, టెక్ పార్కులు ఉన్నాయి. అనుమతుల విషయంలో ఎక్కడా జాప్యం ఉండదని, జాప్యం ఉంటే నేరుగా తనను సంప్రదించాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానిలో స్థలాలు పొందిన వాళ్లు నిర్దేశిరచిన సమయంలో నిర్మాణాలు మొదలు పెట్టి పూర్తి చేయాల్సిందేనని సీఎం తేల్చి చెప్పారు. ఏ సందర్భంలోనూ, ఏ కారణంతోనూ జాప్యాన్ని అంగీకరించేది లేదని సీఎం స్పష్టం చేశారు. కాగా, నెలలో నిర్మాణాలు ప్రారంభిస్తామని 3 సంస్థలు, రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని 15 సంస్థలు, 5 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామని 13 సంస్థలు, 6 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామని 17 సంస్థల ప్రతినిధులు చెప్పారు. దీంతో ప్రతి కంపెనీ, సంస్థ ప్రతినిధుల నుంచి ప్రణాళిక తెలుసుకుని, స్పష్టమైన హామీని ప్రభుత్వం తీసుకుంటోంది.

# శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కృష్ణమ్మ పరవళ్లు



2లో..



సీమను రతనాల సీమ చేయాలన్నదే లక్ష్యం

సీమ అభివృద్ధికి ఎన్టీఆర్ నుంచే కార్యక్రమాలు

ప్రాజెక్టులతో అన్ని ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం

వృధాగా పోతున్న 2వేల టిఎంసిలు వాడుకోవాలి

శ్రీశైలంలో నాలుగు గేట్లు ఎత్తి నీటి విడుదల

రైతు సంఘాలతో సమీక్ష..మల్లన్నకు ప్రత్యేక పూజలు

తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్న చంద్రబాబు

రాయలసీమ రతనాల సీమ కావాలని ప్రార్థించా. మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి. సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు. పైనుంచి వచ్చిన జలాలతో 200 టీఎంసీల నీరు శ్రీశైలం జలాశయంలో ఉంది. రాయలసీమను ఎవరూ కాపాడలేరని గతంలో చాలామంది అన్నారు. సీమ స్థితిగతులు మార్చేందుకు ఎన్టీఆర్ నడుం బిగించారు. రాయలసీమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తున్నా.



2లో..

## మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే తాటతీస్తాం

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న వ్యాఖ్యలు సిగ్గుచేటు

సభ్యసమాజం ఛీత్కరించుకునేలా ప్రసన్న తీరు

మీడియా సమావేశంలో మండిపడ్డ డిప్యూటి సిఎం పవన్

వైకాపా నేతలకు మహిళలంటే గౌరవం లేదన్న లోకేశ్



2లో..

## బుందేల్‌ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం

ఎపిలో మామిడి రైతులను ఆదుకోవాలి

చిల్లీ, జీడిపప్పు, మామిడి బోర్డులు ఏర్పాటు చేయాలి

కేంద్రవ్యవసాయ శాఖమంత్రి చౌహాన్‌తో అచ్చన్నా భేటీ

ఏపీలో రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించారు. విభజనచట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాల యం ఏర్పాటు చేయాలని సూచించారు. అచ్చెన్నాయుడితో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేకంగా ప్రస్తావించారు.



2లో..

## పరామర్శల పేరిట జగన్ అరాచకం

ఏడాది కాలంలో సుపరిపాలన అందిస్తున్న కూటమి

తుని పర్యటనలో మంత్రి కొలుసు పార్థసారథి



2లో..

## ప్రసన్న కుమార్ అభ్యంతరకర వ్యాఖ్యలు

నీచాతినీచంగా తనపై విమర్శలు

సోదరి వరుస అని కూడా చూడకుండా తిట్లు

ఎస్పీకి ఫిర్యాదు చేసిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

## బుందేల్‌ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం

న్యూఢిల్లీ: బుందేల్‌ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం చేయాలని కేంద్రాన్ని అచ్చెన్నాయుడు కోరారు. గుంటూరులో చిల్లీ బోర్డ్, శ్రీకాకుళంలో జీడిపప్పు బోర్డ్, చిత్తూరులో మామిడి బోర్డ్‌ని ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిశారు. ఏపీలో రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించారు. విభజనచట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాల యం ఏర్పాటు చేయాలని సూచించారు. అచ్చెన్నాయుడితో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. తొతాపురి మామిడి ధర తగ్గడంతో రైతులకు నష్టం వాటిల్లు తోందన్నారు. కిలో ధర రూ.8కి పడిపోవడంతో ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరల లోటు- చెల్లింపు పథకం కింద మద్దతు ధరగా రూ.12 నిర్ణయించినట్టు- కేంద్ర మంత్రికి వివరించారు. 6.5లక్షల మెట్రిక్ టన్నుల తొతాపురి కొనుగోలు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.260 కోట్లు- ఖర్చు చేస్తుందని, కేంద్ర భాగస్వామ్యం కోరారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో కొనుగోలు పక్రియ ప్రారంభమైందన్నారు. వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంపుపై విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించారు. మంత్రి అచ్చెన్నా యుడు వినతులపై సానుకూలంగా కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పందించారు. రాష్ట్రంలో వ్యవసాయరంగా సమగ్రా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరారు. మామిడి ధర రూ.8లకి పడిపోవడంతో రైతులకి వచ్చిన నష్టనివారణకు మద్దతు ధర అనివార్య మైందని చెప్పారు. వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంపుపై విజ్ఞప్తి చేశారు. బుందేల్ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రప్రభుత్వం అదనపు సాయం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు.

## పరామర్శల పేరిట జగన్ అరాచకం

**కాకినాడ:** పరామర్శల పేరిట వైఎస్ జగన్ అరాచకం సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. కాకినాడ జిల్లా తునిలో ఇంటింటికీ తెదేపా, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే యనమల దివ్యతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ముందుగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించే అంశంపై కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం పట్టణంలోని తారకరామనగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. విద్యుత్తు, కాలువలు, ఉచిత గ్యాస్‌కి సంబంధించి పలు సమస్యలను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చేసిన తప్పులు, పాపాలు, దోపిడీలు మనసులో ఉన్నాయి కాబట్టే రెడ్ బుక్ పేరు చెబితే వైకాపా నాయకులు భయపడుతున్నారన్నారు. ఓటమి తర్వాత కూడా జగన్ వైఖరిలో మార్పు రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏపీలో సమర్థవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఏపీకి పెట్టు-బడులు వస్తుంటే వైసీపీ తట్టుకోలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా ఏపీ బ్రాండ్ ఎక్కడా తగ్గలేదని అన్నారు.

## సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటమ్ వ్యాలీ

బెంగుళూరు: మరో ఆరు నెలల్లో సిలికాన్ వ్యాలీ తరహాలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయనున్నట్టు ఏపీ ఐటిశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. క్వాంటమ్ వ్యాలీ భారత్ సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఉద్ఘాటించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆంధ్రప్రదేశ్ లో గ్లోబల్ కేపబిలిటీ-సెంటర్లపై పెట్టుబడులు పెట్టాలని కోరారు. దేశంలో పేరెన్నికగన్న దిగ్గజ జీసీసీ సంస్థల ప్రతినిధులతో కలిసి మంత్రి లోకేశ్ బెంగుళూరు మాన్యత ఎంబసీ బిజినెస్ పార్కులో రోడ్ షో నిర్వహించారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఇదే సరైన సమయం అన్నారు. టీసీఎస్, ఐబీఎం, ఎల్అండ్‌టీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో దేశంలోనే తొలిసారిగా ఏపీ రాజధాని అమరావతిలో మరో ఆరు నెలల్లోనే క్వాంటమ్ వ్యాలీ ఆవిష్కృతం కాబోతోంది. ఇది భారత్ సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుంది. మరోవైపు విశాఖ మహానగరం ఐటీ హబ్‌గా తయారవుతోంది. విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో ప్రస్తుతం ఏపీలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రం ఇవ్వని విధంగా రాయితీలు అందజేస్తున్నాం. అధునాతన సాంకేతికతలకు నిలయంగా మారుతున్న ఏపీలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

### సిటీసివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు

హైదరాబాద్:నగరంలోని పాతబస్తీ సిటీ సివిల్ కోర్టు ప్రాంగణంలో మంగళవారం ఉదయం బాంబు బెదిరింపు ఫోన్ కాల్ కలకలం సృష్టించింది. ఈ ఘటనతో కోర్టు పరిసరాల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. భద్రతా దళాలు, పోలీసులు అప్రమత్తమవుతూ, కోర్టులోని అన్ని కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ఫోన్ కాల్ వస్తూనే అధికారులు ఎలాంటి ప్రమాదం జరుగకుండా అతి వేగంగా స్పందించారు. చీఫ్ మెజిస్ట్రేట్ కోర్టును వెంటనే ఖాళీ చేయించి, తనిఖీలకు అనుమతిని ఇచ్చారు. అనంతరం కోర్టు ప్రాంగణంలోని అన్ని కోర్టులను మూసివేసి, అక్కడ ఉన్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కేసుల కోసం వచ్చిన ప్రజలను వెంటనే బయటకు పంపించారు.

# శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కృష్ణమ్మ పరవళ్లు



శ్రీశైలం:రాయలసీమను రతనాల సీమ చేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండిపోవడం శుభపరిణామమని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలంలో 200 టీఎంసీల నీరు ఉందన్నారు. తన జీవితంలో ఇవాళ చాలా సంతోష కరమైన రోజు అని చంద్రబాబు అన్నారు. జులై తొలివారంలోనే శ్రీశైలం జలాశయం నిండటం శుభపరిణా మమని చెప్పారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు నాలుగు గేట్లను సీఎం ఎత్తి నీటిని విడుదల చేశారు. ఆ తర్వాత నీటి వినియోగదారులతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. అంతకుముందు శ్రీశైలం మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశైల మల్లన్నకు ప్రత్యేక పూజలు చేశా. రాయలసీమ రతనాల సీమ కావాలని ప్రార్థించా. మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి. సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు. పైనుంచి వచ్చిన జలాలతో 200 టీఎంసీల నీరు శ్రీశైలం జలాశయంలో ఉంది. రాయలసీమను ఎవరూ కాపాడలేరని గతంలో చాలామంది అన్నారు. సీమ స్థితిగతులు మార్చేందుకు ఎన్టీఆర్ నడుం బిగించారు. రాయలసీమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తున్నా. సాగునీటి ప్రాజెక్టులకు రూ.68వేల కోట్లు ఖర్చు చేశాం. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా రాయలసీమ ప్రాంతాన్ని పట్టించుకోలేదు. జీడిపల్లికి నీరు తీసుకెళ్లే బాధ్యత మా ప్రభుత్వానిదే. ఈనెల 15 నాటికి ఆ ప్రాంతానికి నీరు రావాలని అధికారులకు టార్గెట్ విధించా. ఈనెల 30 కల్లా కుప్పం, మదనపల్లెకు నీళ్లు తీసుకెళ్తాం. పోతిరెడ్డిపాడు, గాలేరు-నగరి, గండికోట.. అన్నీ మేమే తెచ్చాం. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ వన్ కావాలనేది నా లక్ష్యం అన్నారు. మేం చేసిన అభివృద్ధిని హైదరాబాద్‌లో కొనసాగిస్తున్నారు. సముద్రంలో కలిసే నీటిని తెలుగు రాష్ట్రాలు వాడుకుంటే మంచిది. దీంతో రెండు రాష్ట్రాల రైతాంగానికి మేలు జరుగుతుంది. రాయలసీమకు నీళ్లు వస్తున్నాయంటే పోలవరం వల్లే. సీమకు ఏమేం చేయాలో నా వద్ద బ్లూప్రింట్ ఉంది. దేశంలో ఎక్కడా లేని రోడ్ల వ్యవస్థ ఈ ప్రాంతంలో ఉంది. గతంలో రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు తినేవాళ్లం. పాలిష్డ్ రైస్ తిని చాలామంది షుగర్ వ్యాధి తెచ్చుకుంటున్నారు. ఇప్పుడంతా ఆరోగ్యంపై దృష్టి పెడుతున్నారు.. చిరుధాన్యాలు తింటున్నారు. కూరగాయలు, పండ్ల వినియోగం క్రమంగా పెరుగుతోంది. అన్ని రకాల పండ్లు పండే ప్రాంతం రాయలసీమ. కొప్పర్తి, ఓర్వకల్లు.. పారిశ్రామిక హబ్‌లుగా మారుతున్నాయని చంద్రబాబు అన్నారు. ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తెలుగు జాతి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ఒక పెద్ద వరం అని అభివర్ణించారు. గోదావరిలో 2 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నాయన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదని చెప్పారు. పోలవరం పూర్తయితే తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి నీటినే వినియోగిస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. రిజర్వాయర్లు.. ఆధునిక దేవాలయాల వంటివని అభివర్ణించారు. నీళ్లు ఇస్తే రైతులు బంగారం పండిస్తారన్నారు. సాగు బాగుండాలంటే నీళ్లు ఉండాలని చెప్పారు. సాగు నీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఒక్క రాయలసీమలోనే రూ.12, 500 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ. 2 వేల కోట్లు-మాత్రమే ఖర్చు చేశారని గుర్తు చేశారు. రాయలసీమలో అన్ని ప్రాజెక్టుల నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అనంతపురం జిల్లాలోని లేపాక్షి ఇండస్ట్రియల్ హబ్‌గా మారబోతోందని స్పష్టం చేశారు. శ్రీశైలం, తిరుపతి, ఒంటిమిట్ట, శ్రీకాళహస్తి, కాణిపాకం, అహోబిలం, పుట్టపర్తి, కడప దర్గా.. తదితర ప్రదేశాలు మనకు పవిత్రమైన ఆస్తులని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. పోలవరం నుంచి బనకచర్లకు నీరు రావాలన్నారు. గోదావరి నీరు.. బనకచర్ల వరకు వస్తే కరవు అనే మాటే ఉండదని ఆయన పేర్కొన్నారు. ఏపీని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. సంపద సృష్టిస్తాం.. అభివృద్ధి చేస్తాం.. ఆదాయం పెంచుతామన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు అని చెప్పారు. వైసీపీ హయాంలో పెన్షన్లు రూ.2 వేల నుంచి రూ. 3 వేలు పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని.. కానీ కూటమి అధికారంలోకి రాగానే ఆ పెన్షన్లు రూ.4 వేలు చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 203 అన్న క్యాంటీ-న్లు ప్రారంభించామని.. మరో 75 క్యాంటీన్లు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం అమలు చేశామన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తున్నామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఉచిత బస్సుల ప్రయాణం కేవలం జిల్లాకే పరిమితం అన్నారు. ఆయా జిల్లాల్లో మాత్రమే

మహిళలకు తిరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్‌రెడ్డితోపాటు-ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, అఖిల ప్రియ, ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

# ప్రసన్న కుమార్ అభ్యంతరకర వ్యాఖ్యలు

నెల్లూరు: కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రసన్న కుమార్ రెడ్డిపై ప్రశాంతి రెడ్డి నెల్లూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఫిర్యాదు చేశారు. ప్రసన్నకుమార్ రెడ్డి తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఈ ఫిర్యాదులో ప్రశాంతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రసన్న కుమార్ రెడ్డి తనపై వ్యక్తిగతంగా అసభ్యకర పదజాలంతో ధూషణలు చేశారని ఫైర్ అయ్యారు. తాను ఏఎస్పీకి ప్రసన్న కుమార్ రెడ్డిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానని.. పోలీసులు చట్టపరంగా ఆయనపై చర్యలు తీసుకుని అరెస్టు చేయాలని కోరారు. జగన్ పార్టీ నీచసంస్కృతికి తెరదీసిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మండిపడ్డారు. తనపై ప్రసన్న కుమార్ రెడ్డి దుర్మార్గమైన వ్యాఖ్యలు చేశారని ఫైర్ అయ్యారు. మహిళలందరినీ వైసీపీ నేతలు దారుణంగా కించపరుస్తున్నారని ధ్వజమెత్తారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక వైసీపీ నేతలు తప్పుడు మార్గాన్ని ఎన్నుకున్నారని విమర్శించారు. భర్త చనిపోయిన తాను, అత్తవారింట్లో అందరి అనుమతితో ఎంపీ వేమిరెడ్డిని వివాహం చేసుకున్నానని తెలిపారు. ఎన్నికల సమయం నుంచి తన మానసిక స్థయిర్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రసన్న కుమార్ రెడ్డి, వైసీపీ నేతలు నీచపు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్త చేశారు. అప్పటి నుంచి కోవూరు మహిళాలోకం తన వెంట అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. చెల్లెలు వరుసయ్యే తనపై ప్రసన్న కుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు.

జగన్ మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకి చెల్లెళ్లని గౌరవించే సంస్కారం లేదని దుయ్యబట్టారు. మహిళలని కించపరుస్తూ, వారి మానసిక స్థయిరాన్ని దెబ్బతీసేందుకు జగన్ పార్టీ కుట్రలు చేస్తోందని ఫైర్ అయ్యారు. మహిళలపై వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే, జగన్ ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. టీడీపీ పార్టీ మహిళలకి అన్నిరంగాల్లో 33శాతం రిజర్వేషన్లు ఇస్తోందని స్పష్టం చేశారు. మహిళలు ఎదగకూడదనే పగతోనే వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి నారా లోకేశ్ నెల్లూరు పర్యటన సక్సెస్ కావడంతో వైసీపీ నేతలు తట్టుకోలేకపోయారని... ఆ వెంటనే ప్రసన్న కుమార్ రెడ్డి తనపై దుర్మార్గమైన వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే తాటతీస్తాం

అమరావతి: కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే తాటతీస్తామని వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఏపీ సచివాలయంలో మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. మహిళల వ్యక్తిత్వాన్ని అవహేళన చేస్తూ కించపరిచే వ్యాఖ్యలు చేయడం వైసీపీ నేతలకి ఒక అలవాటుగా మారిపోయిందని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసన్న మాటలకి సభ్యసమాజం సిగ్గుపడుతోందని పవన్ కల్యాణ్ అన్నారు. వ్యక్తిగత జీవితాలని లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేయడం, మహిళలని కించపరచడాన్ని ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని చెప్పారు. ప్రసన్న వ్యాఖ్యలు అందరికీ బాధ కలిగించాయని అన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించినా, అసభ్య వ్యాఖ్యలు చేసినా చట్టప్రకారం కఠినంగా చర్యలు ఉంటాయని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అధికారంలో ఉన్నప్పుడూ వైసీపీ నేతలు నోటి దురుసుతో అసభ్యంగా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. నిండు శాసనసభలో కూడా అదేవిధంగా మాట్లాడటంతో వైసీపీ నేతలకి ప్రజలు సరైన రీతిలో తీర్పు చెప్పారని గుర్తుచేశారు. అయినప్పటికీ నోటి దురుసు ఇంకా వదల్లేకపోతున్నారని ధ్వజమెత్తారు. మన సమాజం మరోసారి ఆ పార్టీకి తగిన విధంగా సమాధానం చెబుతుందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

వైసీపీ నాయకులకు మహిళలంటే ఇంత ద్వేషభావమా అని ఏపీ విద్య, ఐటీ-శాఖల మంత్రి నారా లోకేష్ ప్రశ్నించారు. పెద్ద పెద్ద చదువులు చదివితే సరిపోదని.. మంచి నడవడిక కూడా ఉండాలని సూచించారు. మహిళలపై అభ్యంతరకర మాటలు మాట్లాడటానికి వైసీపీ నేతలకు కనీస ఇంగితజ్ఞానం కూడా లేదని మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ ప్రసన్న కుమార్ రెడ్డి బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం నేరం, దారుణమని హెచ్చరించారు. తల్లి, చెల్లిని తరిమేసిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడవారిపై అవాకులు, చెవాకులు పేలినా ఊరుకునేందుకు ఇది జగన్ జంగిల్ రాజ్ కాదని వార్నింగ్ ఇచ్చారు.



## భద్రాచలం ఇవో రమాదేవిపై ఎపిలో దాడి

భద్రాచలం: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఇవోపై ఎపిలో దాడి జరిగింది. స్వామి వారి భూ ఆక్రమణలను అడ్డుకున్నందుకు దాడి చేశారు. దీంతో దాడిలో ఇవో రమాదేవి తీవ్రంగా గాయపడగా ఆమెను ముటాహుటిన భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. ఏపీలోని పురుషోత్తపట్నంలో ఉన్న ఆలయ భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు ఆలయ ఈవో రమాదేవి వెళ్లారు. దీంతో ఆమెపై గ్రామస్థులు దాడి చేశారు. ఈవోతో పాటు-ఆలయ సిబ్బందిపైనా ఆక్రమణదారులు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో స్పృహ తప్పి పడిపోయిన ఈవోను ఆలయ సిబ్బంది భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమెతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వినీల్ అస్వస్థతకు గురికావడంతో అతడికి కూడా చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వాళ్లిద్దరూ కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన 889 ఎకరాల భూమి ఉంది. చాలా కాలంగా ఇది ఆక్రమణలకు గురి అయింది. ఈ వ్యవహారంలో ఏపీ హైకోర్టు దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆలయ భూములకు సంబంధించి దేవస్థానానికి పట్టాదారు పాసు పుస్తకాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో నిర్మాణాలు చేపట్టవద్దని అడ్డుకునేందుకు వెళ్లిన ఈవోతో పాటు ఆలయ సిబ్బందిపై గ్రామస్థులు కర్రలతో దాడి చేశారు. ఆలయ ఈవోపై దాడిని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఖండించారు. దేవస్థాన భూముల ఆక్రమణలపై అడిగేందుకు వెళితే దాడి చేయడం సరికాదన్నారు. దాడి చేసిన వారిపై పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

### గరివిడి వెటర్నరీ కాలేజీకి శాశ్వత సభ్యత్వం

న్యూఢిల్లీ: విజయనగరం జిల్లా గరివిడిలోని వెటర్నరీ కాలేజ్‌పై కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆ కాలేజ్‌కి శాశ్వత సభ్యత్వం కొనసాగించేందుకు మోదీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ కాలేజ్‌లో చివరి సంవత్సరం చదివే విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సదుపాయం కూడా కల్పించాలని ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. విద్యార్థులను మరో కాలేజ్‌కి తరలించి వెసులుబాటు-కల్పించేందుకు కేంద్రమంత్రి లలన్ సింగ్ అంగీకరించారు.

## అధికారం లేకపోయేసరికి కెటిఆర్ నిలవడం లేదు

హైదరాబాద్:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ విదేశాల్లో చల్లదనం కోసం పోతున్నారని అన్నారు. నెలలో 20 రోజులు విదేశాల్లో కేటీఆర్‌కి ఏం పని అని ప్రశ్నించారు. కేసీఆర్ కోటాలో కేటీఆర్ డైరెక్ట్ ఎమ్మెల్యే అయిపోయాడని, రాజకీయ ఒడిదుడుకులు ఆయనకేం తెలుసని మండిపడ్డారు. తాము ఎన్నో వ్యవప్రయాసలతో రాజకీయ నేతలం అయ్యాం అని చెప్పారు. తమకున్న అనుభవాల ముందు కేటీఆర్ జీరో అని జగ్గారెడ్డి విమర్శించారు. 18 నెలలుగా అధికారం లేకపోయేసరికి కెటిఆర్‌కు మనసుకు పడతలేదన్నారు. గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కేటీఆర్ ఈ మధ్య తెలంగాణలో ఉండటం లేదు. నెలకోసారి విదేశాలకు వెళుతున్నాడు. నెలలో పది రోజులు ఇక్కడ, 20 రోజులు విదేశాల్లో ఉంటాడు. కాబట్టి సీఎం రేవంత్ రెడీ షెడ్యూల్ ఆయనకు తెలియదు. విదేశాల్లో తిరిగే కేటీఆర్‌కి సీఎం రేవంత్ ఏం చేస్తున్నది ఎందుకు తెలుస్తుంది. పదేళ్లు మంత్రిగా నువ్వు, సీఎంగా మీ నాయన చేశాడు. ఢిల్లీకి ఎందుకు పోతారో ఆ మాత్రం తెలియదా కేటీఆర్ అని ప్రశ్నించారు. ఎరువులు, నిధులు, నీళ్ల పంచాయతీ కోసం సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లారు. కేసీఆర్ కుటుంబం ఢిల్లీకి లిక్కర్ దందా కోసం పోయింది. హరీష్ రావు, కేటీఆర్‌లు ఈడీ ఆఫీస్ల కోసం డిల్లీ వెళ్ళారు. మా సీఎం కేంద్రం చుట్టు తిరుగుతున్నారు. కేటీఆర్‌కి సిస్టర్ స్ట్రోక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి పుట్టినిల్లు డిల్లీ. మీ లాగా మాది గల్లి పార్టీ కాదు కదా. కేటీఆర్.. నీ స్ట్రోక్‌ల లొల్లి మాకెందుకు రుద్దుతున్నావు' అని అడిగారు. సన్నాసులు అనే మాటలు స్టార్ట్ చేసింది మీ అయ్యానే. మీరు తిట్టిన మాటలను కాస్త పాలిష్ చేసి తిడుతున్నారు. మేము సత్రం నడపడం లేదు, మీరు తిడితే మేము తిడతం. సీఎం రేవంత్ రెడ్డిని గోకుడు ఎందుకు, తన్నించుకోవడం ఎందుకు?. తిట్ల పురాణం మీదే.. మీరు ఒకటి అంటే మేం పది తిడుతున్నాం. కేటీఆర్ అమెరికాలో చదివి.. పదేళ్లు మంత్రిగా చేసాడు. చర్చ అసెంబ్లీలో చేయాలా?, కల్లు కాంపౌండ్‌లోనా?. కల్లు కాంపౌండ్‌కు రా అంటే ఎట్లా?. వెయ్యి కోట్లు పక్క రాష్ట్రాల ఎన్నికల్లో పంపింది కేసీఆర్ కుటుంబం. కేటీ-ఆర్ అబద్దాల కోరు. అందరికీ వడదెబ్బ తగిలితే.. ఆయనకు ఫ్యామిలీ దెబ్బలు తగులుతున్నాయి. కేటీఆర్‌కి అవగాహనలేక ఇబ్బందిపడుతున్నారని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

## హిమాచల్‌లో వరదలతో అతలాకుతలం

సిమ్లా: హిమాచల్‌లో కురుస్తోన్న భారీ వర్షాలతో మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. కాగా.. రుతుపవనాల రాకతో జూన్ 20 నుంచి కురుస్తున్న వర్షాలకు హిమాచల్‌లో 70 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లంతయిందని రాష్ట్ర విపత్త నిర్వహణ విభాగం వెల్లడించింది. భారత వాతావరణ విభాగం రాష్ట్రంలోని పది జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇదిలాఉంటే.. మండి జిల్లాలోని తునాగ్ ప్రాంతంలోని కోఆపరేటివ్ బ్యాంక్‌ను వరద నీరు ముంచెత్తిన సంగతి తెలిసిందే. అందులో ఉన్న బంగారం, నగదు ఏమైందో..? అని ఆందోళన వ్యక్తమవుతోంది. దాంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు కొట్టు-కొనిపోకుండా, దొంగల చేతిలో పడకుండా గ్రామస్థులు కాపలా కాస్తున్నారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడుతుండటంతో హిమాచల్ ప్రదేశ్ ప్రజల జీవితం దుర్భరంగా మారింది. ఎంతోమంది అయినవాళ్లను కోల్పోయి అనాథలుగా మారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక కుక్క అరుపు.. 67 మంది ప్రాణాలను కాపాడింది. అక్కడి సియతి గ్రామంలో జూన్ 30న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో పెద్ద కొండచరియ విరిగిపడింది. ఆ గ్రామస్థుడు ఒకరు మాట్లాడుతూ.. 'మా ఇంటి రెండోఅంతస్తులో ప్రతిరోజు ఓ శునకం నిద్ర పోతుంది. అయితే ఆరోజు ఉన్నట్టుండి అది విపరీతంగా అరవడం మొదలుపెట్టింది. మరోవైపు కుంభవృష్టి వర్షం కురుస్తోంది. ఆ అరుపుల శబ్దానికి నేను లేచి దాని దగ్గరకు వెళ్లాను. పైకి వెళ్లగా ఇంటిగోడకు పగుళ్లు కనిపించాయి. ఇంట్లోకి నీరు రావడం మొదలైంది. దాంతో వెంటనే కుక్కను కూడా కిందికి తీసుకెళ్లి, అందరినీ నిద్ర లేపాను. ఇంటి చుట్టుపక్కల వాళ్ల ఇళ్లకు వెళ్లి వారిని కూడా లేపి, సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

# సంపాదకీయం

## ఎన్‌డిఎ పక్షాల డమ్మీ పాత్ర!

పేరుకే ఎన్‌డిఎ పాలన అయినా..కేవలం మోడీ పాలనే సాగుతోంది. వరుసగా మూడో దఫా మోడీ ప్రధాని కావడానికి ఎన్‌డిఎ పక్షాల మద్దతు అవసరం అయినా...పాలనా పగ్గాలు మోడీ చేతుల్లోనే ఉన్నాయి. మోడీ కనుసన్నల్లోనే పాలన సాగుతోంది. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలతో ఏ విసయంలోనూ చర్చలు సాగడం లేదు. గతంలో వాజ్‌పేయ్ హయాంలో తరచూ ప్రధాన అంశాలపై చర్చించేవారు. కానీ ఇప్పుడు పదేళ్లలో ఎలా ఉండే ఇప్పుడూ అలానే ఉంది. ఎన్‌డిఎ పక్షాలు కూడా ఇదేమిటని అడిగే ధైర్యం చేయడం లేదు. ప్రధాన సమస్యలపైన చర్చకు పట్టపబట్టడం లేదు. చంద్రబాబు లౌక్యంగా ఎపి వరకే పరిమితం అయ్యారు. నితీశ్ కుమార్ బీహార్‌కు పరిమితం అయ్యారు. ఎపిలో మిర్చి, మామిడి, ధాన్యం ధరల సమస్యలు వస్తున్నా జాతీయ విధానం గురించి చర్చించే ఆలోచన చేయడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇలా విద్య,వైద్యం, మౌళిక వసతులు, రోడ్లు తదితర అంశాల పై జాతీయస్థాయిలో చర్చించి ప్రజలకు అనువైన నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కేవలం డమ్మీ పాత్ర పోషిస్తున్నాయి. విద్యారంగంలో మార్పులు రావాల్సి ఉంది. ఇప్పుడున్న విద్యావిధానం ఉద్యోగాలను, ఉపాధిని చూపడం లేదు. విదేశాలకు వెళ్లి చదువుకుందామనుకుంటే ఖరీదైనదిగా ఆమరింది. దేశంలో విద్య ఖరీదైనదిగా మారింది. విదేశీ విద్య కూడా ఖరీదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది. దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించు కోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించే లా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. విదేశీ విద్యకోసం రుణాలకు వెళ్లే వారికి నేరుగా రుణాలు లభ్యం కావడం లేదు. సవాలక్ష కొర్రీలు పెట్టి బ్యాంకులు తిరస్కరిస్తున్నాయి. మరోవైపు భారత ఆర్థికవ్యవస్థ కుదేలు కావడంతో పాటు,ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. బంగారం ధరలు అందకుండా పోగుతున్నాయి. బంగారం అడ్డూఅదుపు లేకుండా పెరిగి పోతున్నా కారణాలు పట్టించుకుని చర్చించడం లేదు. వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. కార్పోరేట్ ఆస్పత్రుల దోపిడీతో సామాన్యులు కుదేలవుతున్నారు. వారిని ఎవ్వరూ పట్టించు కోవడం లేదు. మందుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు భారంగా మారుతోంది. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు. ఎడాపెడా పన్నులు

విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాల నుకునే వారికి డాలర్ మారకం 86 రూపాయలకు పైనే కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజులు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళు తుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితితులు కానరావడం లేదు. ఇవన్నీ కూడా ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి. మోడీతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది. దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికి తోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతంగా పెంచేసింది. దీంతో అమెరికా తదితర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి టిక్కెట్లు భారంగా మారాయి. విదేశీ విద్య కావచ్చు, దేశీయంగా చదువుకునే విద్య కావచ్చు..సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు స్వశక్తిమీద బతికేలా చేయాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలను ఉదరాంగా ఇచ్చేలా చూడాలి. అప్పుడే మన యువత తమకాళ్లమీద తాము నిలబడగలుగుతారు.దేశీయంగా ఉన్నత చదువులు చదివే వారికి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లేవారి కోసం ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంకులు నామమాత్రపు గ్యారెంటీతో,నామమాత్రపు వడ్డీతో రుణాలు ఇచ్చేలా విధానాలు సరళీకరించాలి. అందుకు కేద్రం వడ్డీ భరించే పథకాన్ని ప్రవేశ పెడితే మరీ మంచిది. ఈ అంశాలను చర్చించే ధైర్యం ఎన్‌డిఎ పక్షాలు చేయకపోవడం దారుణం కాక మరోటి కాదు.

## నైపుణ్యాలు ఉంటున్నా..ఆవిష్కరణలు ఏవీ

న్యూఢిల్లీ: దేశీయ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అసరముందని గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత విద్యావిధానానికి అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యా ప్రపంచానికి వెలుగుదివ్వెగా ఉండేది. విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేసేలా శిక్షణ ఉండేది. కేవలం చదువలే గాకుండా అన్నిరంగాల్లో ఆరితేరేలా చేసేది. గురుకుల విద్యా విధానంలో అలాంటి అద్భుతాలు ఉండేవి. ఆనాడే అందరికీ ఒకే తరహా విద్యావిధానం అమల్లో ఉండేది. నేటి విద్యావిధానంలో మన నైపుణ్యాలు కానరావడం లేదు. సాంకేతికంగా బలంగా ఉంటున్నా ఎందుకనో అద్భుతాలు సాధించడం లేదు. ఐఐటిలు,ఐఐఎంల నుంచి వస్తున్న విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉంటున్నా, ఆవిష్కరణలు రావడం లేదు. ప్రతిదానీకి మనం విదేశీ నైపుణ్యాలపై ఆధారపడుతున్నాం. బ్రిటిషర్ల పాలన మొదలయ్యాక మన గురుకులాలను పాతరేశారు. మెకాలే తరహా విద్యావిధానం పట్టుకుని మనం ఇంకా పాకులాడడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరగడం లేదు. దీనికితోడు విద్యార్థులను మానసిక ఆందోళనకు గురి చేస్తోంది. ఒత్తి పరీక్షల్లో పడి విద్యార్థులు అసువులు బాస్తున్నారు.ఇదే విషయాన్ని ప్రధాని సహా మేధావులు కూడా అంగీకరిస్తున్నారు. అయితే దీనిని మార్చే ప్రక్రియను చేపట్టడం ద్వారా భారతీయ విద్యను అంతర్జాతీ స్థాయిలో పోటీపడేలా చేయాలి. బ్రిటీష్ వాళ్లు తమ అవసరాలను తీర్చుకోవడానికి అనుగుణంగా బానిస వర్గాన్ని సృష్టించే విద్యా విధానాన్ని దేశంలో అమలు చేశారు. జాతీయ విద్యా విధానం అమలుకు సంబంధించి జరుగుతున్న ప్రయత్నాలను వేగవంతం చేయాలి. కేవలం డిగ్రీ పట్టాలను అందిచడమే కాకుండా దేశాన్ని ముందుకు నడిపే మానవ వనరులను అదించేలా విద్యా వ్యవస్థ ఉండాల్సి అవసరం గుర్తించాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో కొన్ని మార్పులు జరిగాయి. అయితే ఇంకా చాలా మార్పులు చేయాల్సిన అవసరముంది. ఇప్పుడు పిల్లలంతా ఇతరులపై పోటీ పడేందుకు గూగుల్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రతిదీ గూగుల్‌లో సర్చ్ చేయడం అలవాటు చేసుకున్నారు. శారీరక శ్రమతో పాటు మానసిక ధృఢత్వాన్ని ప్రస్తుత విద్యావిధానంలో అమలు కావడం లేదు. మన విద్యా ప్రాంగణాలలో అలాంటి పిల్లలకు అవసరమైన వాతావరణం కల్పించాల్సి ఉంది. ఎన్‌ఇపి ద్వారా భారతీయ భాషల్లో విద్యనభ్యసించేందుకు తలుపులు తెరుచుకోవాలి.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారిని దర్శించుకున్న

### సీఎం చంద్రబాబు నాయుడు

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి )జులై 8వ తేదీన**

శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.ద్వాదశాలలో రెండవ జ్యోతిర్లింగం... ఆరవ అష్టాదశ శక్తిపీఠం... ఇలలో వెలసిన కైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం మంగళవారం ఉదయం 12.40 గంటలకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలయ సంప్రదాయం ప్రకారం, రాష్ట్ర ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, వేదమంత్రాలతో స్వామివారి దర్శనార్థం ఆలయంలోకి తీసుకువెళ్లిన అర్చకులు.ఆలయంలో ప్రథమంగా



రత్నగర్భ గణపతిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దర్శించుకున్నారు.అనంతరం శ్రీశైల మల్లికార్జున స్వామిని, శ్రీ భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకుని అర్చన కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ముఖ్యమంత్రి గారు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో రుద్ర హెూమం పూర్ణాహుతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, దేవదాయ శాఖ సెక్రెటరీ వినయ్ చంద్, కమిషనర్ రామచంద్ర మోహన్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, ఆలయ ఈవో శ్రీనివాసరావు, జేఈవో, పిఆర్వోలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తిన సీఎం చంద్రబాబు నాయుడు

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి )జులై 8**

వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంప్రదాయ పట్టు వస్త్రాలతో శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దర్శనం అనంతరం నీలం సంజీవరెడ్డి శ్రీశైలం ప్రాజెక్టు వద్దకు మధ్యాహ్నం 2.10 గంటలకు చేరుకున్నారు.

స్థానిక రైతులతో కలిసి ప్రాజెక్టుపై నడుచుకుంటూ వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో ఆలయ వేద పండితులు ఆహ్వానం పలికారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించి ఇరిగేషన్ శాఖ అక్కడ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను, రాయలసీమ ప్రాజెక్టుల స్కీమాటిక్ రేఖాచిత్రం



మ్యాపును సీఎం తిలకించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన పిమ్మట కృష్ణమ్మకు జల హారతులు ఇచ్చి, రైతుల హర్షద్వానాల మధ్య కృష్ణమ్మకు పట్టు వస్త్రాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమర్పించారు.

శ్రీశైలం ప్రాజెక్టులోని 6, 7, 8, 11 నెంబర్ల రేడియల్ గేట్లను తెరచి నీటిని నాగార్జునసాగర్ వైప్ దిగువకు వదిలారు. పరవళ్ళు తొక్కుతూ దిగువకు ప్రవహిస్తున్న కృష్ణమ్మను చూసి ముఖ్యమంత్రి పులకరించి పోయారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫారూఖ్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జల వనరుల శాఖ సీఈ ఎస్.కబీర్ భాష, ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీలర్లు ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం... ఏ డి ఏ

**:- రైతులు అపోహలకు గురి కావద్దు.., ఏవో షేక్షావలి.**

**:- ఎరువులను సహకార సొసైటీ సంఘాలకు ప్రైవేటు డీలర్లు వద్ద సమృద్ధిగా ఉన్నాయి.**

**నందికొట్కూర్ ,జులై :8:( ఉత్తేజిత ప్రతినిధి)**

: నందికొట్కూరు వ్యవసాయ డివిజన్ పరిధిలో డీలర్లు ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నందికొట్కూరు వ్యవసాయ సహాయ సంచాలకులు గిరీష్ తెలిపారు. మంగళవారం నందికొట్కూర్ పట్టణం లోని ఎరువులు, విత్తన దుకాణాలను ఏ డి ఏ గిరీష్ ఏవో షేక్ షావలి



ఆకస్మికతనికి నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నందికొట్కూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని జూపాడుబంగ్లా , పగి డ్యాల ,మిడుతూరు ,నందికొట్కూరు మండలాల్లోని రైతులకు ఖరీఫ్ సీజన్ కు కావలసిన కాంప్లెక్స్ ఎరువులు విత్తనాలు సమృద్ధిగా ఉన్నాయని రైతులను ఎవరైనా ఎరువుల కొరత ఉందని భయపెట్టి ముందుగానే ఎరువులను కొనుగోలు చేసే విధంగా భయభ్రాంతులకు గురి చేస్తే గురి కావద్దని వారు తెలిపారు. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ డీలర్లు గోడౌన్ ల లో స్టాక్ చేసినట్లయితే సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. నందికొట్కూర్ వ్యవసాయ డివిజన్ పరిధిలో 925. 63 టన్నులు,యూరియా 365.8 , డి ఎ పి1547.6

టన్నుల కాంప్లెక్స్ ఎరువులు ఈ సీజన్ కు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. సబ్ డివిజన్ నందు ఇప్పటివరకు 31 వేల 766 హెక్టార్లు సాధారణ విస్తీర్ణం గాను 38 38 హెక్టార్ల విస్తీర్ణంలో వివిధ పంటలను రైతులు సాగు చేశారన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని లక్ష్మీ ఫర్టిలైజర్ గోడౌన్ లోని స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు. అలాగే పల్లవి సీడ్స్ షాపు నందు రికార్డులను తనిఖీ చేశారు.

## రంగాపురంలో విద్యార్థిపై వీధి కుక్కల దాడి

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి**


బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో మంగళవారం స్కూలుకు వెళుతున్న విద్యార్థి సతీష్,పై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి స్థానికులు వెంటనే స్పందించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో విద్యార్థిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు.గ్రామంలో వీధి కుక్కల దాడి ఎక్కువైందని అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## బేతంచర్ల లో వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి**

బేతంచర్ల పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలోదివగత మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి,జయంతి వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు.ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి,నాయకులు బాబుల్



రెడ్డి, ముర్తుజావలి,కాజా,పట్టణ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్,లఆధ్వర్యంలోవైసిపి కార్యాలయం నందు కేకు కట్ చేసి అనంతరం వైసిపి కార్యాలయం నుండి బైక్ ర్యాలీతో శేషారెడ్డి హై స్కూల్ ఆవరణంలో ఉన్న వైయస్సార్ విగ్రహం వరకు వెళ్లి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ప్రభుత్వ వైద్యశాల నందు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పండు బ్రెడ్లు పంపించేశారు.108,ఆరోగ్యశ్రీ,ఫీజు రీమోస్మెంట్,తదితర పథకాలతో పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రుడు,మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి,గోరుమాను కొండ సర్పంచ్ కోడి వెంకటేశ్వర్లు,మురళి కృష్ణ,కాజా,కుంచ మురళీధర్ రెడ్డి,కుంచ నాగిరెడ్డి,వెంకిరెడ్డి, చలపతి రెడ్డి,కౌన్సిలర్ మధు,ఎద్దులన్న,డీలర్ మనోహర్, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం ప్రభుత్వం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూర్ జులై 8 మంగళవారం శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఏడాదికాలంగా జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి మై టిడిపి APP లో పొందుపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా 5వ వార్డ్ .కౌన్సిలర్ పి. అమానుల్లా ఐదో వార్డ్ అధ్యక్షులు యంగల. ఈరన్న. ప్రధాన కార్యదర్శి. కే.నాగూర్ భాష A .శ్రీనివాసులు.పి.సాదిక్. కే. ఉస్మాన్ భాష నాగరాజు.శంకర్. ముని.మధు. నూతన్.పాల్గొన్నారు

# మొక్కలే మానవ మనుగడకు మూలం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

**ప్రాణ యోగ ఆశ్రమంలో వృక్షారోహణ-2025 కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జులై 8**



మానవ మనుగడకు మొక్కలే మూలాధారమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. మంగళ వారం రామచంద్రపురం మండలం, కుప్పంబాదురు సమీపంలోని ప్రాణ యోగ ఆశ్రమంలో వృక్షారోహణ ౨2025 కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రాణ యోగ ఆశ్రమ పీఠాధిపతి కైలాస్ గురూజీతో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ప్రాణ యోగ ఆశ్రమ నిర్వాహకులు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ రోజున ప్రాణాయోగ ఆశ్రమం చూస్తే ఎంతో ఆహ్లాదకరంగా ప్రశాంతమైన వాతావరణం కలిగి ఉందని తెలిపారు. ఇటువంటి ప్రదేశానికి వస్తే రోజువారి దైనందిత జీవితంలో ఉన్నటువంటి ఒత్తిడి నుంచి బయట పడవచ్చు అని తెలిపారు. ఈ ప్రాణయోగ ఆశ్రమాన్ని నూతన టెక్నాలజీతో నిర్మించడం కారణంగా ఇక్కడి వాతావరణం లో కార్బన్ శాతం తగ్గించబడి ఆక్సిజన్ లెవెల్ ఎక్కువగా ఉన్నదని తెలిపారు. అడవులు నాశనమైన ప్రదేశాలలో మళ్లీ చెట్లు నాటి పకృతినీ పునః స్థాపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అడవులలో మొక్కల పెంపకానికి ముందు కొచ్చిన ప్రాణ యోగ ఆశ్రమ పీఠాధిపతి కైలాస్ గురూజీకి అభినందనలు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించడం కోసం కృషి చేస్తే పర్యావరణ పరిరక్షణ, సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చునన్నారు. అనంతరం ప్రాణ యోగ ఆశ్రమం ఆధ్వర్యంలో వేప, మర్రి చెట్లు నాటారు. ఆశ్రమం పక్కన ఉన్న ఫారెస్ట్ భూమిలో పచ్చదనాన్ని పెంపొందించడం కోసం 300 మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడం హర్షనీయమన్నారు. ఆశ్రమ నిర్వాహకులు తెలంగాణ, తమిళనాడు, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వేలాది మందికి యోగ, ధ్యానం, ఆధ్యాత్మిక దైవచింతనలపై చక్కటి అవగాహన కల్పించడం సంతోషమన్నారు. ఈ రోజు ఈ అద్భుతమైన కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ధన్యవాదాలు అని ఇది నాకు మంచి అనుభూతిని కలిగిస్తుంది అని తెలిపారు.

ప్రాణ యోగ ఆశ్రమ పీఠాధిపతి మాట్లాడుతూ.. వృక్షాన్ని నాటడం అనేది భవిష్యత్తును నాటడమే అని అన్నారు. ఆధ్యాత్మిక చైతన్యంతో నాటినప్పుడు అది ఆధ్యాత్మిక కార్యంగా మారుతుందనీ, దీనివలన భూమికే కాదు జీవాత్మకు మహోన్నతమైన ఉపయోగం కాగలదని తెలిపారు. వృక్షారోహణ 2025 అనేటువంటి కార్యక్రమం పకృతి పరిరక్షణతో పాటు ఆధ్యాత్మికతను సమాజంలో బలపరిచేలా శుభారంభం కానున్నదని అన్నారు. అనంతరం ప్రాణ యోగ ఆశ్రమంలో పరిశుభ్రత పచ్చదనాన్ని భక్తుల వసతి భవనాలు, గోశాలలను పరిశీలించారు. ప్రాణ యోగ ఆశ్రమ నిర్వాహకులు కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ను దుస్సాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేశారు.

ఈ వృక్షరోహణ కార్యక్రమానికి తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ, ఐఆర్ఎస్ అధికారిణి పాయల్ గుప్తా, డాక్టర్ సత్యనారాయణరాజు, ఎంపీడీవో ఇందిరమ్మ, డిప్యూటీ తహసిల్దార్ అన్వర్ భాష, ఏపీవో సుజాత, వ్యవసాయ శాఖ అధికారిణి మమత, వీఆర్వో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మరుపురాని మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి ఘనవాళులు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు జులై 8 మంగళవారం**



దివగంత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76 వ జయంతిని,మాజీ పార్లమెంటు సభ్యురాలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆధ్వర్యంలో పట్టణంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పాలాభిషేకం,పూలమాల వేసి అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా నివాళు లర్పించారుఅనంతరం స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు ప్రభుత్వ వైద్యశాలలో 100 మంది రోగులకు పాలు,బ్రెడ్ ,పండ్లు,పంపిణీ కార్యక్రమం, వైయస్సార్ సర్కిల్లో దివ్యాంగులు మానసిక పాఠశాలలో మరియు శివన్న నగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో దాదాపు 200 మంది పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం, బీసీ హాస్టల్ పేద విద్యార్థులకు 200 మందికి బెడ్ సీట్స్ పంపిణీ చేశారు. మాజీ పార్లమెంటు సభ్యురాలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక , పార్టీ నాయకుల బుట్టా శివనీలకంఠ , జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రకోట జన్మమోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు నేలపై సంక్షేమ పునాదులు నిర్మించి ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయినాడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజవర్గ, మండలాల, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు

# సాంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాలు

**ఉత్తేజిత శ్రీశైలం ప్రతినిధి జులై 8**



వ తేదీన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో సంప్రదాయ పట్టు వస్త్రాలతో శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దర్శన అనంతరం నీలం సంజీవరెడ్డి శ్రీశైలం ప్రాజెక్టు వద్దకు మధ్యాహ్నం 2.10 గంటలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

స్థానిక రైతులతో కలిసి ప్రాజెక్టుపై నడుచుకుంటూఫ వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో ఆలయ వేద పండితులు ఆహ్వానం పలికారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించి ఇరిగేషన్ శాఖ అక్కడ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను, రాయలసీమ ప్రాజెక్టుల స్కీమాటిక్ రేఖాచిత్రం మ్యాపును సీఎం తిలకించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను అధికారులు ముఖ్యమంత్రివర్యులకు వివరించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పిమ్మట కృష్ణమ్మకు జల హారతులు ఇచ్చి, రైతుల హర్షధ్వానాల మధ్య కృష్ణమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం శ్రీశైలం ప్రాజెక్టు 6, 7, 8, 11 నెంబర్ల రేడియల్ గేట్లను తెరచి నీటిని దిగువకు వదిలారు. పరవళ్ళు తొక్కుతూ దిగువకు ప్రవహిస్తున్న కృష్ణమ్మ నదిని చూసి ముఖ్యమంత్రి పులకరించి పోయారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితోపాటు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ఎండి ఫారూఖ్, ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జల వనరుల శాఖ సీఈ ఎస్.కబీర్ భాష, ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**తిరుపతి రూరల్ మండలం, దుర్గ సముద్రం నందు ఉపాధి హామీ పథకం ద్వారా**

# రైతు పోలం లో కొబ్బరి చెట్లు నాటిన జిల్లా కలెక్టర్

**పండ్లతోట పెంపకం చేపట్టే చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,జూలై 8**

జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున పండ్ల తోటల పెంపకం కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం స్థానిక తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రం నందు ముని కృష్ణయ్య పొలం లో కొబ్బరి చెట్లు నాటడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 5 ఎకరాలు లోపు ఉన్న ఎస్ సి ,ఎస్ టి, చిన్న , సన్న కార రైతులు ఈ ఈ పథకానికి అర్హులు అని తెలిపారు. జిల్లా లో ఈ రోజు 500 ఎకరాలలో కొబ్బరి చెట్లు నాటేల లక్ష్యంగా చేసుకొని నాటడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో ఈ పథకం కింద ఒకే రకమైన పంటల పెంపకం కాకుండా రైతులకు నచ్చిన విధంగా వివిధ రకాల పండ్ల తోటల పెంపకం చేపడుతున్నామని తెలిపారు.. పండ్ల తోటల పెంపకానికి నిర్వహణ ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది అని తెలిపారు. అనంతరం రైతు పొలంలో సమీపంలో చేపట్టిన పశువుల నీటి తొట్టెను పరిశీలించి వేసవికాలంలో పశువులకు దాహం తీర్చేందుకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, తాసిల్దార్ రామాంజనేయులు నాయక్, ఎంపీడీవో రామచంద్ర రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండెచప్పుడు రాజశేఖర్ రెడ్డి



**సి.బెళగల్, ఉత్తేజిత న్యూన్ జులై 8**

పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని సి.బెళగల్ మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం సి. బెళగల్ మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 2004 నుండి 2009 రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలాన్ని సువర్ణ యుగం అని చెప్పవచ్చు. ఎందుకంటే ఆయన పరిపాలనలో పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభించారు. పాదయాత్రలో ఇచ్చిన హామీని తొలి సంతకంగా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ రైతులకు ఉచిత కరెంటు పైన మొదటి సంతకం చేసి ఇచ్చిన మాటను నిలబెట్టు కున్నారు. అక్క, చెల్లెమ్మలకు బ్యాంకుల్లో ఉన్న మొత్తం రుణాలన్నిటినీ చెల్లించి అక్కచెల్లెల పాలిట ఆపద్బాంధవుడు అయ్యాడు. పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించేలా ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని తక్షణమే స్పందించేలా 108 సేవలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలను విస్తరిస్తూ 104 సర్వీసులను ప్రారంభించారు. రైతులకు మేలు చేసేలా జల యజ్ఞం పేరుతో కొత్త ప్రాజెక్టుల నిర్మాణం అలాగే ఎత్తిపోతల పథకాలను ప్రవేశపెట్టారు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను పేదలకు అందించి పేదల గుండెల్లో ఎండెల్లో చిరస్మరణీయుడయ్యాడు. వైయస్సార్ అనే పదం వినగానే స్వచ్ఛమైన చిరునవ్వు మన కళ్ళ ముందు సాక్షాత్కరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండురంగన్న, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, వ్యవసాయ మండలి మాజీ చైర్మన్ ఎస్.ఎం భాష, మాజీ మండల కన్వీనర్ కంపాడు నరసింహుడు, వైయస్సార్ సీపీ నాయకులు టీజీ వెంకటేష్, వైస్ సర్పంచ్ ఇబ్రహీం , భారీ సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లోకి కూటమి ప్రభుత్వ మోసాలను తీసుకెళ్ళుదాం. ... కాటసాని.

**ఎన్నికల హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను వంచించిన చంద్రబాబు..**

**జగన్ ను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు పార్టీ శ్రేణులు శాయశక్తులా కృషి చేయాలి.**

**బాబు ష్యురిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నియోజక వర్గంలో విజయవంతం చేయాలి.**

**నందికొట్కూరు : జులై :8:(ఉత్తేజిత ప్రతినిధి):**




ప్రజల్లోకి కూటమి ప్రభుత్వ మోసాలను తీసుకెళ్ళుదామని వైఎస్ఆర్ సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి దివాంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా మంగళవారం నందికొట్కూరు పట్టణం కర్నూలు రోడ్డు లోని వైయస్ రాజశేఖర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నందికొట్కూరు వైసీపీ సమన్వయ కర్త ధారా సుధీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో వైఎస్ఆర్ సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, జడ్పీ చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి,ఏమ్మెల్సీలు ఇసాక్ భాష , కల్పలత రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్లు వేయించుకునిఅవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారని విరుచుకుపడ్డారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టు బడి సాయం ఇంతవరకూ అందలేదన్నారు. బీసీ లకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామని చెప్పి ఇవ్వకుం డా మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా.. నిరుద్యోగ భృతి చెల్లింకుండా యువతను దగా చేశారన్నారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. చంద్రబాబు ఎన్నికల హామీలను క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు వివరించి, ఏ విధంగా మోసం చేశారో ప్రజలను చైతన్యవంతులను చేయాలని పార్టీ శ్రేణులకు పిలు పునిచ్చారు. ఏడాది పాలనలో కూటమి నాయకులను నమ్మి ఓట్లేసిన ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని వివరించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి శ్రీకారం చుట్టిన బాబుష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుచేస్తూ 5 వారాల బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు

విఫలమైందని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. మండల స్థాయి నాయకులు గ్రామగ్రామానికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేసిన అనంతరం ఆ గ్రామంలో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాల నను వివరించాలన్నారు. కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పగిడ్యాల జడ్పీటీసీ లు పుల్యాల దివ్య, కలిమున్నిసా, యుగంధర్ రెడ్డి, పోచ జగదీశ్వర్ రెడ్డి, సర్పంచు లు శేషన్న, జనార్దన్ గౌడ్, నందికొట్కూరు వైసీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తువ్వా చిన్న మల్లా రెడ్డి, వైస్ చైర్మన్ రమేష్ నాయుడు, వైసీపీ నాయకులు బద్దుల శ్రీకాంత్, తువ్వా లోకేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పుల్యాల నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, మార్కెట్ రాజు, టౌన్ యూత్ విభాగం అధ్యక్షులు లడ్డు, అబూబాక్కర్, కోకిల రమణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఐ చర్చి ఎన్నికల్లో బ్యాంకు రవి ప్యానల్ ఘన విజయం.

**నందికొట్కూరు, జూలై :8( ఉత్తేజిత ప్రతినిధి):**





నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని సీఎస్ఐ చర్చ్ ఎన్నికల్లో బ్యాంకు రవి ప్యానల్ ఘన విజయం సాధించింది. సిఎస్ఐ చర్చికి హెూరాహెూరిగా జరిగిన ఎన్నికల్లో బ్యాంకు రవి ప్యానల్ లో యూత్ ,మహిళ, జనరల్ కేటగిరీలకు చెందిన 13 మంది కమిటీ సభ్యులు బ్యాంక్ రవి ఫ్యాను గెలుచుకుంది. జనరల్ విభాగమునకు చెందిన ఎల్ జయ చంద్రబాబు, పెయ్యల ఫ్రాన్సిస్, యాట ప్రదీప్, పడిగెల నాగేంద్ర, సి ఎం నాగేశ్వరరావు, చందమాల రాజు, ప్రాతకోట రమేష్, నర్రా గిరీష్ ను విజయం సాధించగా, మహిళా విభాగంలో మురహరి అంబమ్మ, శాంత కుమారి ,ఏసు పాదమ్మలు విజయకేతనం ఎగరవేయగా, యూత్ కమిటీ సభ్యులుగా బాలు మహేంద్ర , పబ్బతి పవిత్ర లు విజయం సాధించారు. అయితే సిఎస్ఐ చర్చి ఎన్నికల్లో నాలుగు పర్యాయాలుగా బ్యాంకు రవి ఫ్యామిలీ విజయం సాధించడం విశేషం. మంగళవారం జరిగిన నూతన విజేతలుగా నిలిచిన వారితో జరిగిన సమావేశంలో బ్యాంకు రవి మాట్లాడుతూ తమ ప్యానెల్ కు ఓట్లు వేసి ఘన విజయాన్ని అందించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు చర్చి అభివృద్ధి కార్యకలాపాలను ముందుకు తీసుకుపోవాలని ఆయన నూతన సభ్యులను అభినందించారు.

# జొన్నల మినికిట్స్ పంపిణీ

**సి.బెలగల్ ఉత్తేజిత న్యూస్ జూలై 8**



ఖాళీ భూమి ఉన్న రైతులు ఎవరైనా కందులు, జొన్నలు వేసుకోవాలనుకుంటే తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రం ఇన్చార్జిలను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ తెలిపారు. మంగళవారం సి.బెళగల్ మండలంలోని పోలకల్ రైతు సేవా కేంద్రం నందు ఎల్.ఆర్.జి52 రకం మరియు జొన్నల కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏ.ఓ మాట్లాడుతూ సి.బెళగల్ మండలంలో యూరియా కొరత లేదని, యూరియా కావలసిన రైతులు గ్రామంలోని రైతు సేవా ఇన్చార్జిలను సంప్రదించాలని తెలిపారు. అనంతరం సి.బెళగల్ గ్రామపంచాయతీలోని నాగ సాయి ఏజెన్సీ మరియు మురళి సాయి ఏజెన్సీ నందు ఎరువుల నమూనాలు తీసి పరీక్షల నిమిత్తం తాడేపల్లి గూడెం ల్యాబ్ పంపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఆఫ్రిన్ పాల్గొన్నారు.

# ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే...!










మన ఎముకలు మంచి చేవగా, దృఢంగా ఉంటేనే మన శరీరం కూడా బలంగా ఉంటుంది. ఎముకలు బలహీనమైతే పెళుసుగా మారిపోతే చిన్న చిన్న కుదుపులు, దెబ్బలకు కూడా చిటుక్కున విరిగిపోతుంటాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఎముకలు పలు రకాల అనారోగ్యాలకు గురవుతూ.. బలహీనపడుతుంటాయి. మన ఎముకలను ఆరోగ్యంగా, దృడంగా ఉంచుకోవడానికి.. పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన ఎముకలకు తగినంత కాల్షియం, విటమిన్ డి తీసుకోవడం చాలా ముఖ్యం. మన ఎముకలను స్ట్రాంగ్‌గా ఉంచే.. హెల్తీ.. టేస్టీ.. డ్రింక్స్ గురించి ఈ స్టోరీలో చూద్దాం.

పాలు... పాలలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. వెన్న తొలగించిన పాలు తీసుకుంటే.. రోజూవారీ అవసరమైన 30 శాతం కాల్షియం శరీరానికి అందుతుంది. అంతేకాదు, పాలలో విటమిన్ డి అధికంగా ఉంటుంది. విటమిన్ కాల్షియంను సమర్థవంతంగా గ్రహిస్తుంది. మీరు ప్లాంట్ బేస్డ్ మిల్క్ కూడా తీసుకోవచ్చు. రోజూ ఒక గ్లాస్ పాలు తాగితే.. ఎముకలు దృఢంగా ఉంటాయి.

సోయా పాలు... పాలకు తగిన పోషకాల ప్రత్యామ్నాయం సోయాపాలు. ఎండిన సోయా బీన్స్‌ని నీళ్లల్లో నానబెట్టి ఈ పాలను తీయవచ్చు. లాక్టోజ్ పడనివాళ్లు కూడా దీన్ని ప్రయత్నించవచ్చు. సోయాపాలలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యాన్ని రక్షించడానికి సహాయపడతాయి. ఈ పాలను తాగితే రక్తనాళాలు బలపడతాయి. మెనోపాజ్ చిక్కులకు పరిష్కారం లభిస్తుంది. దీనిలో తక్కువ శాచురేటెడ్ ఫ్యాట్‌లూ, చక్కెరా ఉంటాయి.

గ్రీన్ స్మూతీ... మెగ్నీషియం, జింక్ సైతం ఎముక పటుత్వానికి తోడ్పడతాయి. సమతులా హారం తీసుకోవటం ద్వారా ఇవన్నీ లభిస్తాయి. విటమిన్ కె కూడా ముఖ్యమే. ఇది ఎముక ఏర్పడటంలో, గట్టి పడటంలో పాలు పంచుకునే ప్రొటీన్లను ప్రేరేపితం చేస్తుంది. ఎముకలు గుల్ల బారినవారిలో విటమిన్ కె ఎముక సాంద్రత పెరిగేలా చేస్తున్నట్టు, ఎముక విరిగిపోయే ముప్పు తగ్గిస్తున్నట్టు అధ్యయ నాలు పేర్కొంటున్నాయి. పాలకూర, తోటకూర వంటి ఆకు కూరల్లో ఈ పోషకాలు ఉంటాయి. ఆకుకూరలతో గ్రీన్ స్మూతీ చేసుకుని తాగొచ్చు.

బ్రకోలీ జ్యూస్.. బ్రకోలీలో కాల్షియంతో పాటు.. ఎముకల ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలు నిండి ఉంటాయి. సి, కె- విటమిన్లూ పీచూ సమృద్ధిగా ఉన్న బ్రకోలీ రోగనిరోధక శక్తిని పెంచడమే కాదు, ఎముకల సంరక్షణకీ తోడ్పడు తుంది. దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా కాపాడుతుంది. బ్రకో లీ జ్యూస్ చేసుకుని తాగితే.. ఎముకలు స్ట్రాంగ్‌గా ఉంటా యి.

ఆరెంజ్ జ్యూస్.. ఆరెంజ్ జ్యూస్‌లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడానికే కాదు.. ఎముకల ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. ఎముక పోగు పడటానికి పునాది వేసే ప్రొటీన్ పోచలు ఏర్పడటానికి విటమిన్ సి అత్యవసరం. దీని స్థాయిలు ఎక్కువగా గలవారిలో ఎముక సాంద్రత అధికంగా ఉంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. రోజూ ఒకగ్లాస్ ఆరెంజ్ జ్యూస్ తాగితే.. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. బోన్ బ్రోత్‌లో కాల్షియం, మెగ్నీషియంతో పాటు.. మినరల్స్ మెండుగా ఉంటాయి. కొల్లాజెన్ అధికంగా ఉండే ఈ డ్రింక్ ఎముకలకు అవసరమైన బిల్డింగ్ బ్లాక్‌లను అందించడమే కాకుండా, ఎముకల నిర్మాణానికి బలమైన మద్దతును కూడా అందిస్తుంది.

# శీతాకాలం ఈ మాస్క్ అప్లై చేస్తే..



శీతాకాలంలో వాతావరణం ఎఫెక్ట్ జుట్టుపై ఎక్కువ పడుతుంది. ఈ సీజన్‌లో చలిగాలుల ప్రభావం, వాతావరణంలో ఉండే తేమ, పొగమంచు.. వంటి కారణాల వల్ల జుట్టు పొడిబారుతుంది, అట్టలా మారుతుంది, చిక్కులు కూడా ఎక్కువగా పడుతుంది. హెల్తీ హెయిర్ ఉన్నవారి పరిస్థితే ఇలా ఉంటే.. డ్రై హెయిర్ ఉన్నవారి బాధలు చెప్పనవసరం లేదు. చలికాలంలో చల్లని గాలుల జుట్టులోని నూనె తీసివస్తాయి, జుట్టును డీహైడ్రేట్ చేస్తాయి. ఈ సీజన్‌లో మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మృదువుగా మార్చుకోవడానికి.. కొన్ని న్యాచురల్ హెయిర్ మాస్క్‌లు సహాయపడతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

తేనె, పాలతో.. ఈ సీజన్‌లో డ్రై హెయిర్ సమస్యను దూరం చేయడానికి, చిక్కులు సమస్యను తగ్గించుకోవడానికి.. తేనె, పాల హెయిర్ మాస్క్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. తేనె జుట్టుకు తేమనందిస్తుంది. పాలలోని ప్రొటీన్లు, అమినో యాసిడ్స్ మీ జుట్టును లోతుగా హైడ్రేట్ చేస్తాయి. వాటిని మృదువుగా ఉంచుతాయి. జుట్టు చిక్కులు విడదీస్తాయి. మీ మాస్క్ వేసుకోవడానికి.. అరకప్పు పాలలో.. రెండు టేబుల్ స్పూన్ల తేనె వేసి మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు మాస్క్‌లా అప్లై చేసుకోండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత ఘాడత తక్కువగా ఉన్న షాంపూతో తలస్నానం చేయండి. ఈ మాస్క్ వారానికి రెండుసార్లు వేస్తే.. జుట్టు హెల్తీగా, సిల్కీగా ఉంటుంది. హెయిర్ గ్రోత్‌ను కూడా ప్రోత్సహిస్తుంది.

అరటి పండు, కొబ్బరి నూనెతో.. అరటిపండ్లులోని విటమిన్లు, మెగ్నీషియం, పొటాషియం , సిలికాన్ వంటి పోషకాలు జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతాయి. కొబ్బరి నూనె జుట్టును హైడ్రేటింగ్‌గా ఉంచడంతో పాటు అనేక ప్రయోజనాలు అందిస్తుంది. ఈ మాస్క్ పొడిబారిన జుట్టును పట్టులా మారుస్తుంది, చిక్కులు పడకుండా చేస్తుంది. ఈ మాస్క్ తయారు చేసుకోవడానికి.. బాగా పండిన మెత్తటి అరటి పండులో.. రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేసి మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని జుట్టు మాస్క్‌లా అప్లై చేయండి. మీ జుట్టును షవర్ క్యాప్‌తో కవర్ చేసి.. 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మంచి రిజల్ట్స్ ఉంటాయి.







అవకాడో, కొబ్బరి పాలతో.. అరకప్పు కొబ్బరిపాలలో మూడు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్, రెండు టేబుల్ స్పూన్ల అవకాడో గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కురులకు అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత మైల్డ్ షాంపూ ఉపయోగించి తలస్నానం చేసి, నాణ్యమైన కండిషనర్ అప్లై చేసుకోవాలి. ఈ ప్యాక్‌లో మనం ఉపయోగించే అవకాడో కురులకు తగినంత తేమ అందించి అవి ప్రకాశవంతంగా కనిపించేలా చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.

కలబంద, ఆలివ్ ఆయిల్ మాస్క్.. కలబంద.. జుట్టుకు పెట్టడం వల్ల జుట్టులో సహజసిద్ధమైన తేమ నిలిచి ఉంటుంది. కలబందను ఆలవ్ ఆయిల్‌తో మిక్స్ చేసి అప్లై చేస్తే... పొడిబారిన, చిట్లిన జుట్టును మృదువుగా ఆరోగ్యంగా మారుస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల తాజా కలబంద గుజ్జులో మూడు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్ కలపండి. మాడుకు, జుట్టుకు ఈ మిశ్రమాన్ని అప్లై చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనిచ్చి.. గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయండి. ఈ మాస్క్ స్కాల్ప్‌ను శాంతపరచి, జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది.

# కిచెన్ సింక్ స్మెల్ వస్తుందా..




కిచెన్ సరిగ్గా క్లీన్ చేయకపోతే చాలా స్మెల్ వస్తుంటుంది. ఇలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే కిచెన్ స్మెల్ రాకుండా ఉంటుంది. అవేంటో తెలుసుకోండి. కిచెన్ సింక్ నుంచి స్మెల్ వస్తుంటే అక్కడ ఉండలేం ఇబ్బందిగా ఉంటుంది. ఇదిలానే ఉంటే కీటకాలు, వైరస్ వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ఎక్కువగా క్లీన్ చేయాలి. అందుకోసం కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

వెనిగర్.. స్టౌ దగ్గర కిచెన్ వస్తే వెనిగర్ యూజ్ చేస్తే సమస్య తగ్గుతుంది. ఓ కప్పు నీటిలో 3 కప్పుల వెనిగర్ వేసి కాస్తా బేకింగ్ సోడా, నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని పోసి సింక్ క్లీన్ చేయాలి. దీని వల్ల మరకలు, మురికి కూడా దూరమవుతుంది.

నాఫ్తలీన్ బాల్స్.. సింక్‌లోని వాసనని దూరం చేయడానికి ఈ బాల్స్ హెల్ప్ చేస్తాయి. వీటిని మనం బాత్‌రూమ్స్, అల్మారాల్లో పెడతారు. అయితే వీటిని సింక్‌లోపల కాకుండా కింద పైప్ దగ్గర పెట్టండి. దీని వల్ల వాసన దూరమవుతుంది.

నిమ్మ తొక్కలు.. నిమ్మతొక్కలని వాడడం వల్ల సింక్ క్లీన్ అవుతుంది. అందుకోసం నిమ్మరసం పిండి అందులో ఉప్పు వేసి సింక్ వేసి రుద్దండి. అలానే అరగంట ఉంచి తర్వాత క్లీన్ చేస్తే సింక్ క్లీన్ అవుతుంది. మంచి స్మెల్ వస్తుంది.

పెప్పర్‌మింట్ ఆయిల్.. కిచెన్ సింక్ నుండి స్మెల్‌ని దూరం చేసేందుకు పెప్పర్‌మింట్ ఆయిల్ హెల్ప్ చేస్తుంది. స్ప్రే బాటిల్‌లో కొద్దిగా నీరు పోసి అందులో 10 చుక్కల పిప్పరమెంట్ ఆయిల్ వేసి దీనిని స్ప్రే చేయాలి. దీని వల్ల స్మెల్ దూరమవుతుంది.

సబ్బు, బేకింగ్ సోడా, రాక్ సాల్ట్.. సింక్ క్లీన్ చేయడానికి సాధారణంగా సబ్బు, బేకింగ్ సోడా, రాకింగ్ సాల్ట్‌తో క్లీన్ చేయొచ్చు. వీటిని కలిపి కిచెన్ సింక్‌ని క్లీన్ చేయొచ్చు. దీని వల్ల చాలా వరకూ సింక్ క్లీన్ అవుతుంది. స్మెల్ కూడా దూరమవుతుంది.

వేడి నీరు..అదే విధంగా వారానికి ఓ సారైనా వేడి నీరు పోయండి. దీని వల్ల జిడ్డు మరకలు, వ్యర్థాలు బయటకి వెళ్తాయి. దీంతో పాటు డ్రైనేజీ క్లీన్ చేస్తుండాలి. దీని వల్ల సింక్ ఎక్కువగా స్మెల్ రాదు.

# డయాబెటిస్ ఉందా..?




డయాబెటిస్.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మానవాళిని పట్టి పీడిస్తున్న అతిపెద్ద ఆరోగ్య సమస్య. మన దేశంలోనూ డయాబెటిస్ కేసులు విస్తృతంగా పెరుగుతున్నాయి. విస్తృతిపై (ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రిసెర్చ్) చేసిన ఓ అధ్యయనం తాజాగా యూకేకు చెందిన మెడికల్ జర్నల్ లాన్‌సెట్‌లో ప్రచురితమైంది. ఆ అధ్యయనం ప్రకారం ప్రస్తుతం మన దేశంలో మధుమేహుల సంఖ్య 10 కోట్ల మార్కును దాటింది. మధుమేహం సైలెంట్ కిల్లర్. దీర్ఘకాలం పాటు బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో లేకపోతే.. కిడ్నీ, నరాల సమస్యలు, హైపర్‌టెన్షన్, గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది. చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిళ్ల కారణంగా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది. అంతేకాగు, జన్యుపరమైన కారణాల వల్ల కూడా షుగర్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. మీ కుటుంబంలో ఎవరైనా.. షుగర్ వ్యాధితో బాధపడుతుంటే, మీకు మధుమేహం ముప్పు పొంచిఉన్నట్లే. మీరు షుగర్ వ్యాధి బారిన పడకుండా.. మరింత శ్రద్ధ తీసుకోవాలసిన అవసరం చాలానే ఉంది. పోషకాహార నిపుణురాలు లీమా మహాజన్ మీరు తీసుకోవాలసిన 5 జాగ్రత్తల గురించి ఇన్‌స్టా గ్రామ్ స్టోరీలో వివరించారు.








తగినంత ప్రొటీన్ తీసుకోండి.. ఆరోగ్యంగా ఉండటానికి ప్రొటీన్ అత్యవసరం. అమైనో ఆమ్లాలతో కూడిన ఇది కణజాలాల తయారీ, మరమ్మతు, దృఢత్వంలో కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో జరిగే జీవక్రియలన్నీ వీటి రూపంలోనే సాగుతాయి. గ నిరోధక వ్యవస్థ సక్రమంగా పని చేయటానికి, హార్మోన్ల నియంత్రణకు, కండరాల దృఢత్వానికివి కీలకం. అంతేకాదు, ప్రొటీన్ మన కడుపును నిండుగా ఉంచి, అతిగా తినకుండా నిరోధిస్తుంది. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. ప్రతిరోజూ మీ శరీర బరువుకు కనీసం 1 గ్రాము ప్రొటీన్ తీసుకోండి.

పిండి పదార్థాలు మనకు శత్రువు కాద కానీ, అతిగా తీసుకోవడం మంచిది కాదు. మీ డైట్‌లో కార్బోహైడ్రేట్లను తక్కువగానే తీసుకోండి. వాటికి బదులుగా, ప్రొటీన్లు, కూరగాయలు, చిక్కుళ్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు మీ ఆహారంలో తీసుకోండి. ఇవి మీ రక్తప్రవాహంలోకి గ్లూకోజ్‌ను నెమ్మదిగా విడుదల చేస్తాయి. మీ బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకోండి.. బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచడానికి.. యాపిల్ సైడర్ వెనిగర్ సహాయపడుతుంది. మీ భోజనానికి 30 నిమిషాల ముందు గ్లాస్ వాటర్‌లో ఒక టేబుల్ స్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ మిక్స్ చేసి తీసుకోండి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది, భోజనానంతర చక్కెర స్పైక్‌లను మెయింటేన్ చేస్తుంది.

భోజనానికీ.. భోజనానికీ మధ్య గ్యాప్ ఇవ్వండి.. ప్రతి భోజనం మధ్య 4-5 గంటల గ్యాప్ ఇవ్వండి. రాత్రి 7 గంటల ముందే భోజనం పూర్తి చేసేయడానికి ప్రయత్నించండి. అంతేకాదు, నేట్ క్రేవింగ్స్‌ను అదుపులో ఉంచుకోండి. ఈ ఉపవాస కాలంలో మన శరీరం గ్లూకోజ్‌ను సమర్థవంతంగా ప్రాసెస్ చేస్తుంది, అనవసరమైన బ్లడ్ షుగర్ స్పైక్‌లను నివారిస్తుంది.




రోజూ వ్యాయామం చేయండి.. శారీరకంగా యాక్టివ్‌గా ఉండటానికి ప్రయత్నించండి. 30 ఏళ్ల లోపుంటే పరుగు, జిమ్‌కు వెళ్లవచ్చు..ఆపై వయసు వారు నడక, ఏరోబిక్స్, యోగా లాంటివి చేస్తే ఆరోగ్యం బాగుంటుంది. రోజులో కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేస్తే మంచిదని నిపుణులు అంటున్నారు.

# ఈ నూనెలతో మసాజ్ చేస్తే పొడిబారకుండా స్కిన్ మెరుస్తుంది..







చలికాలంలో ఈ నూనెలతో మసాజ్ చేస్తే పొడిబారకుండా స్కిన్ మెరుస్తుంది.. చలికాలంలో స్కిన్ కేర్ అనేది చాలా ముఖ్యం. ఎందుకంటే చల్లి వాతావరణంలో రంధ్రాలు బిగుతుగా ఉంటాయి. కాబట్టి, చర్మం ఎక్కువగా మురికి లేకుండా, తాజాగా ఉన్నప్పటికీ కొన్ని సమస్యలొస్తాయి. వాటిని దూరం చేసుకోవాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో చర్మాన్ని కాపాడుకోవాలంటే ఎలాంటి టిప్స్ పాటించాలో తెలుసుకోండి.

ఎందుకు పొడిబారుతుంది.. చలికాలంలో చర్మ సమస్యలు రావడం చాలా కామన్. చల్లని గాలుల కారణంగా చర్మం నుండి తేమ ఆవిరైపోతుంది. దీంతో స్కిన్ డ్రైగా మారుతుంది. బయట వచ్చే చల్లని ఉష్ణోగ్రతల కారణంగా బాడీ లోపల వేడిని స్టోర్ చేసేందుకు ట్రై చేస్తుంది. దీంతో రక్త ప్రసరణ తగ్గుతుంది. చర్మంలో ఆయిల్ స్రావాన్ని తగ్గిస్తుంది. దీని వల్ల స్కిన్ డ్రైగా మారతుంది. దీనికోసం చర్మం పొడిబారకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి.

ఫేస్ ప్యాక్స్.. ఆయుర్వేద ఫేస్ ప్యాక్స్ సహజ పదార్థాలను కలిగి ఉంటుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేసి పొడిబారకుండా చేస్తుంది. ఇది చర్మాన్ని తాజాగా ఉంచుతుంది. ఆయుర్వేదంలో కొన్ని అత్యుత్తమ ఫేస్‌ప్యాక్స్ ఉన్నాయి. రకరకాల ఫేస్‌ప్యాక్స్‌ని తయారు చేసుకుని వాడొచ్చు.

ఏయే ప్యాక్స్.. ప్యాక్స్‌లో ఎక్కువగా పాలు, బాదం, రోజ్ వాటర్‌తో ప్యాక్ వేసుకోవచ్చు. వీటితో పాటు బొప్పాయి, తేనె, అరటిపండు, కలబంద, పాలు, తేనె, అలోవేరా, మీగడ వీటని ఉపయోగించి ప్యాక్ వేసుకుంటే చాలా వరకూ చర్మంలో తేమ పెరిగి పొడిబారడం తగ్గుతుంది.

ఆయిల్ మసాజ్.. చలికాలంలో చర్మంలో నూనె ఉత్పత్తిని పెంచుతుంది. ఆయిల్ మసాజ్ చాలా మంచిది. అందుకోసం ఏ ఆయిల్స్ వాడాలో తెలుసుకోండి. బాదం నూనె, భృంగరాజ్ ఆయిల్, మంచి నూనె ఇవన్నీ కూడా చర్మానికి మేలు చేస్తాయి..

ఏ నూనె వాడితే ఏ లాభాలు.. వేప నూనె.. ఇది అన్ని చర్మాలకు సూట్ అవుతుంది. వాపు, ఇన్ఫెక్షన్, మొటిమలు, చర్మ అలర్జీలని తగ్గిస్తుంది.

కొబ్బరినూనె : ఇది దద్దర్లు, ఎరుపెక్కడ, చిన్న ఇన్ఫెక్షన్లని దూరం చేస్తుంది.

బాదం నూనె : మొటిమలని తగ్గించి చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది.

షాదావరి : షాదావరి ఆయిల్‌లో యాంటీ ఏజింగ్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది డ్రైనెస్ సమస్యని దూరం చేస్తుంది. చర్మాన్ని దృఢంగా, సాగేలా చేస్తుంది.

భృంగరాజ్ ఆయిల్ .. భృంగరాజ్ ఆయిల్ మొటిమలు, చర్మ సమస్యల్ని తగ్గిస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు.

# మొక్కల పెంపకం మన బాధ్యత కాదా ?

మొక్కలు నాటడం, సంరక్షించడం నిత్యకృత్యంగా కావాల్సిన కార్యక్రమాన్ని ప్రజలు మరిచి పోయారు. గతంలో చెరువుల,పొలంగట్లు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం విధిగా భావించేవారు. రైతులు నిత్యం ఏదో ఒక మొక్కను నాటుతూపచ్చదనానికి పాటుపడేవారు. కానీ కాలం మారింది. ప్రజల జీవన విధానం మారింది. దీంతో పర్యావరణ రక్షణకు అవసరమైన మొక్కలను పెంచడం మానేశారు. దీనికితోడు వెనకటికి పెంచిన మొక్కలను తెగనమ్ముతున్నారు. దీంతో గ్రామాలన్నీ ఎడారులుగా మారుతు న్నాయి. మొక్కలు పెంచడం కూడా ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా తయారయ్యింది.ఇందులో తమ ప్రమేయం లేదన్నట్లుగా ప్రజలు మిన్నకుండిపోతున్నారు. వాతవరణ ప్రతికూలతలు అనుభవంలోకి వస్తున్నా..మొక్కలను పెంచడం, చెరువులను సంరక్షించడం వంటి పనులు మానేశారు. సముద్రతీరంలో ఉండే మడ అడవులను కూడా ధ్వంసం చేసిన చరిత్రకొందరిది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మొక్కల పెంపకంపై పెద్దగా శ్రద్ధ చూపడం లేదు. అడవుల నరికివేత కారణంగా గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మొక్కలు పెంచితే కొతులు వస్తాయని కొత్త సిద్దాంతం ఇప్పుడు వల్లె వేస్తున్నారు. దీంతో పొలంగట్ల వద్ద కూడా ఉన్నచెట్లు మాయం అవుతున్నాయి. అడవులతో పాటు, కొండలు,గుట్టలను కూడా నేలమట్టం చేసేస్తున్నారు. దీంతో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఈ కక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం సోమవారం నుంచి మొదలు అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో అధికారికంగా ప్రారంభించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ హరితహారం విరివిగా చేపట్టారు. ఎవు కార్యక్రమం చేపట్టినా మార్పు రావడం లేదు. ఎందుకంటే ఉద్యమంగా మొక్కల పెంపకం సాగితే తప్ప మార్పు కనిపించదు. ఇకపోతే వన మహోత్సవానికి అటవీశాఖ అధికారులు నెల రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇతర శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తిచేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల



మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో మాదిరిగా కాకుండా నాటిన ప్రతి మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు తయారు చేశారు. ముఖ్యంగా నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భావిస్తున్నారు. గతంలో నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటేవారు. ఒకప్పుడు ఎక్కడ చూసినా వేప, తుమ్మ, మామిడి, మర్రి,రావి ఈత వంటి చెట్లు ఎక్కడపడితే అక్కడ దర్శనం ఇచ్చేవి. కానీ కాలక్రమంలో ఉన్నవి నరికివేయగా, కొత్తగా మొక్కలునాటే పద్దతని ప్రజలు మరచిపోయారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో అను వృక్ష జాతులకు చోటు లేకుండా చేశాయి. కలుపు మొక్కలు, విదేశీ జాతులను తొలగించి, కొత్తగా మళ్లీ మన నేలలలకు అనువైన మనజాతి మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాంప్రదాయ స్థానిక మొక్కలను పునరుద్ధరించడానికి, బదులు ఏటా నిర్లక్ష్యం చేస్తున్నారు. కలప, అటవీ పండ్లు, అటవీ పూల జాతులు, వివిధ రకాల వెదురు జాతులను నాటాలని ప్రణాళిక రూపొందించినా అమలు కావడం లేదు. ఇకపోతే తెలంగాణలో రైతులకు వ్యక్తిగత ఆదాయానిచ్చే పండ్ల మొక్కలు పెద్ద ఎత్తున నాటేందుకు పంపిణీ చేస్తున్నారు. ఇంటి ఆవరణంలో పెంచే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రధానంగా పండ్ల మొక్కల ను ఎక్కువగా పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పూల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకో నున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటే లక్ష్యం పూర్తి చేస్తేనే, వర్షాకాలం పూర్తయ్యేనాటికి నాటిన మొక్కలు దాదాపు 90 శాతంకు పైగా బతుకుతాయని అటవీ అధికారులు అంచన వేస్తున్నారు. ఈ సారి వంద శాతం మొక్కలు నాటాలని టార్గెట్ పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. నాటే మొక్కలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి నాటకుండా అదే గ్రామంలో వన నర్సరీల ద్వారా పెంచిన మొక్కలు నాటే అలవాటును ప్రజల్లో ప్రోత్సహించడం అవసరం. మొక్కలు నాటే కార్యక్రమం, వాటిని పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులను భాగస్వాములుగా కాలవాల్సి ఉంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇంటి పేరట్లో గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు- పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను పంపిణీ చేసి ప్రజలు పెంచేలా చేయాలి. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు-, ప్రభుత్వ కార్యాలయాలు,

ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు- పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో వివరివిగా నాటాలి. ముఖ్యంగా విద్యార్థులను మొక్కలు నాటేలా కార్యక్రమం చేపట్టాలి. ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించేందుకు ఏటా చర్యలు చేపట్టాలి. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని

గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో వనమహోత్సవంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఇతర శాఖల కంటే ఎక్కువ మొక్కలు నాటనుంది. ఈ శాఖ పరిధిలో 7 కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు 2.30 కోట్ల మొక్కలు నాటేందుకు కావాల్సిన గుంతలను సిద్ధం చేసి ఉంచారు. ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున మొక్కలు పంపిణీ చేయనున్నారు. ఆగస్టు చివరి నాటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ సారి తాటి, ఈత మొక్కలు నాటేందుకు పెద్దపీట వేశారు. అత్యధికంగా ఈ సంవత్సరం 25 లక్షల మొక్కలు తాటి, ఈత మొక్కలు నాటనున్నారు. అంతే కాకుండా రైతులకు వ్యక్తిగతంగా ఆదాయాన్ని సమకూర్చే పండ్లతోటల మొక్కలు నాటేందుకు తొలి ప్రాధన్యత కల్పించారు. 22 వేల ఎకరాల విస్తీర్ణంలో మొక్కలు పెంచనున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు గ్రామాల వారీగా కార్యక్రమలు చేపడితే మంచి ఫలితం ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇందుకు కార్యచారణ తో ముందుకు సాగాలి.

## అటవీ సంపదను పునరుద్ధరణ

**ప్రతి ఒక్కరూ కనీసం 20 మొక్కలు నాటాలి అప్పడే లక్ష్యం చేరుకోగలం**

నిజామాబాద్: రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ 20 మొక్కలు నాటాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈసారి వర్షాలు అంచనాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్క ల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతులైన ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములైతే సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. కేవలం ప్రభుత్వం ద్వారానే ఇది విజయవంతం కాదని, ప్రజల

భాగస్వామ్యం కూడా అవసరమని అటవీ అధికారులు అన్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. కామారెడ్డి జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసే లా చూస్తోంది. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి. మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మా త్రం అలాంటివి పునరావృతం కాకుండా పటిష్టవంతమైన

చర్యలు తీసుకుంటున్నారు. నాటిన మొక్కలను బతికించుకునేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారించింది. వానలు సంవృద్ధిగా కురిసే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో నాటిన మొక్కలకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి.

## మరోమారు ట్రంప్ సుంకాల హెచ్చరిక

**బ్రిక్స్ దేశాలపై అదనంగా పదిశాతం విధింపు**




వాషింగ్టన్: వాణిజ్య సుంకాల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక ప్రకటన చేశారు. బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనపు టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు. ఈమేరకు తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తాం. ఇందులో ఎలాంటి

మినహాయింపులు ఉండవు అని ట్రంప్ స్పష్టంచేశారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలతో జతకట్టే దేశాలపై అదనంగా 10శాతం సుంకం విధించనున్నట్లు- ట్రంప్ ప్రకటించాడు. అమెరికన్ వ్యతిరేక విధానాలతో జతకట్టే ఏ దేశానికైనా అదనంగా 10శాతం సుంకం విధించబడుతుంది. ఈ విధానానికి ఎటువంటి మినహాయింపులు ఉండవని ట్రూత్ సోషల్ పోస్ట్‌లో ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్న ట్రంప్ అమెరికన్ వ్యతిరేక విధానాలు ఏమిటన్నవి వివరించలేదు. బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా మరియు దక్షిణాఫ్రికాలు 17వ బ్రిక్స్ సమ్మిట్‌లో దాని సభ్యులు, భాగస్వాములు మరియు అవుట్‌రీచ్ ఆహ్వానితులు పాల్గొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విచక్షణారహిత దిగుమతి సుంకాలను బ్రిక్స్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిక్స్ కూటమి 2009లో జరిగిన దాని మొదటి శిఖరాగ్ర సమావేశంలో బ్రెజిల్, రష్యా, భారతదేశం మరియు చైనాలున్నాయి. తరువాత ఈ కూటమి దక్షిణాఫ్రికాను చేర్చుకుంది. గత సంవత్సరం ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇండోనేషియాలను సభ్యులుగా చేర్చింది. బ్రెజిల్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతున్నవేళ ట్రంప్ ప్రకటన చర్చనీయాంశంగా మారింది. రియో డి జనీరో నగరంలో ఈ సదస్సు ప్రారంభమైంది. ఇందులో భారత ప్రధాని మోదీ సహా పలువురు దేశాధినేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు అమెరికా విధానాలను ఉద్దేశిస్తూ సుంకాల అంశాన్ని వారు ప్రస్తావించి నట్లు వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలోనే ట్రంప్ స్పందించినట్లు తెలుస్తోంది. మరోవైపు, ప్రపంచ దేశాలతో ట్రేడ్ డీల్స్ అంశం పైనా ట్రంప్ పోస్ట్ చేశారు. వాణిజ్య చర్చలకు సంబంధించి సోమవారం నుంచి పలు దేశాలకు లేఖలు పంపించనున్నట్లు- తెలిపారు. కొత్త టారిఫ్‌లు, అమలు తేదీని అందులో స్పష్టంగా పేర్కొన్నట్లు- వెల్లడించారు. మరోవైపు, ఈ నూతన వాణిజ్య సుంకాల తాత్కాలిక నిలిపివేతను అగ్రరాజ్యం మరికొన్ని రోజులు పొడిగించింది. తొలుత జులై 9 డెడ్‌లైన్ ఉండగా.. తాజాగా ఆగస్టు 1 నుంచి నూతన టారిఫ్‌లను అమలుచేయనుంది. ఈమేరకు అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ ధ్రువీకరించారు.

## నిత్యం అందుబాటులో ఉండేలా కూరగాయలు

**కలెక్టరేట్‌లో సాగును ప్రారంభించిన కలెక్టర్**



విజయవాడ:ఏడాది పొడవునా ఆదాయం వచ్చేలా ఏటీఎం విధానంలో కూరగాయలు, ఆకుకూరలను పండించే విధానంపై పెద్దఎత్తున రైతులకు అవగాహన కల్పించి, ప్రోత్సహించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ, ప్రజా భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం విభాగాల ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏడు సెంట్ల విస్తీర్ణంలో 22 రకాల విత్తనాలతో ఏటీఎం మోడల్ కూరగాయల పెంపకాన్ని కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రసాయనిక ఎరువులను విడనాడి రైతులు ప్రకృతి వ్యవసాయం బాట పట్టేలా ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. రసాయన ఎరువుల జోలికి వెళ్లకుండా బీజామృతంతో విత్తన శుద్ధి, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నాస్త్రం, పంచగవ్య తదితర ప్రకృతి సేద్య విధానాలను ఉపయోగించి ఆరోగ్యకరమైన కూరగాయలు, వ్యవసాయ ఉత్పత్తులను పొంది మెరుగైన ఆదాయాన్ని ఆర్జించవచ్చన్నారు. తక్కువ విస్తీర్ణంలో సైతం వివిధ రకాల కూరగాయలు, దుంప, తీగజాతి రకాల పంటలను పండించడం వల్ల ఏడాది పొడవునా ఆదాయం పొందేందుకు అవకాశముం టుందన్నారు. పెరటి, మిద్దె తోటలు దిశగా కూడా ప్రజలను ప్రోత్సహించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఫ్ విజయకుమారి, డీపీఎం శంకర నాయక్, రీజనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అరుణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది .



## శ్రీశైలం వద్ద నేడు జలహారతి

**హజారవుతున్న సిఎం చంద్రబాబు**

నంద్యాల: శ్రీశైలం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించనున్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న జలహారతి కార్యక్రమానికి ఆయన హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు- ఎత్తి దిగువ ఉన్న నాగార్జునసాగర్ కు నీళ్లు విడుదల చేసే కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొంటారు. మంగళవారం సాయంత్రం లేదా బుధవారం శ్రీశైలం గేట్లు- ఎత్తేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడుకి ఆహ్వానం పంపారు. గంగాహారతి కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొనున్నారు. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి భారీఎత్తున వరదనీరు వచ్చి చేరుతుండటంతో శ్రీశైలం ప్రాజెక్టు నిండుకుండలా జలకళతో తొణికిసలాడుతోంది. ఎగువ రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం భారీగా పెరుగుతోంది. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా.. ఇప్పటికే 880 అడుగులకు చేరుకుంది. 215 టీఎంసీలకు గాను193 టీఎంసీలు ఉంది. దీంతో మంగళవారం అధికారికంగా గేట్లు ఎత్తేందుకు ప్రాజెక్ట్ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు

నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేయనున్నారు. జలహారతి కార్యక్రమంలో

భాగంగా గేట్లు- ఎత్తిన తర్వాత కృష్ణమ్మకు చీరసారెలు సమర్పిస్తారు. ఉదయం నిర్వహించనున్న ఈ ప్రత్యేక కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు సహా స్థానిక ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు హాజరు కానున్నారు.

# దేశంలోనే ఎపి పాఠశాలలు ముందుండాలి

**విద్యలో నెంబర్‌వన్ చేయడమే నా లక్ష్యం**

**అందుకే ఛాలెంజ్‌గా విద్యాశాఖను చేపట్టా**

**వీఆర్ స్కూల్ ప్రారంభోత్సవంతో మంత్రి లోకేశ్**



నెల్లూరు: ఎపిలో స్కూళ్లను భారతేధంలోనే నంబర్‌వన్‌గా నిలుపుతానని విద్యాశాఖ మంత్రి లోకేశ్ అన్నారు. స్కూళ్లను ఆధునీకరించి, విద్యాను అందరికీ అందించాలన్న లక్ష్యంతో తాను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నానని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకునేటప్పుడు.. కష్టమైన శాఖ ఎందుకు తీసుకున్నారని చాలా మంది నన్ను అడిగారు. పవిత్రమైన బాధ్యతతో స్వీకరించిన పనిని ఇష్టంగా చేస్తున్నా. ప్రైవేటు- పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నా. యూనిఫామ్‌లు, మౌలిక సదుపాయాలతో పాటు- అన్నింటిని మెరుగుపరిచాం. ప్రపంచంతో పోటీ-పడేలా విద్యార్థులకు మెరుగైన సాంకేతికత అందిస్తున్నాం అని లోకేశ్ తెలిపారు.

భూమి కంటే ఎక్కువగా మన భారం మోసేది అమ్మ అని.. అందుకే తల్లికి వందనం పేరుతో తల్లిని గౌరవిస్తూ ముందుకు వెళుతున్నామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. జిల్లాలోని వీఆర్ హైస్కూల్ ప్రారంభోత్సవం అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను చూస్తే దేవుళ్లు గుర్తొస్తారని తెలిపారు. 150 ఏళ్ల చరిత్ర ఉన్న వీఆర్ పాఠశాల ఆరు నెలలు కిందట ఘోరమైన పరిస్థితి చూస్తే చాలా ఆశ్చర్యపడ్డానని... ఇప్పుడు చూసి అసూయపడుతున్నట్లు- చమత్కరించారు. చాలా చక్కగా మంత్రి నారాయణ వీఆర్ హైస్కూల్‌ను తీర్చిదిద్దారని అభినందించారు. నెల్లూరులోనే ఇలాంటి అత్యాధునిక స్కూల్ ఎక్కడా లేదని... అందుకే ఇక్కడ చేరామని పిల్లలు చెబుతున్నారన్నారు. సౌత్ ఇండియాలో ఇన్ని వసతులు ఉన్న స్కూల్ మరొకటి ఉండదేమో అని చెప్పుకొచ్చారు. మంత్రి నారాయణ, ఆయన కుమార్తె శరణి చేసిన కృషి చాలా గొప్పదని మంత్రి కొనియాడారు. రాష్ట్రంలో పేద కుటుంబమే ఉండకూడదని... ప్రతీ ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని సీఎం చంద్రబాబు 4 తీసుకొచ్చారని తెలిపారు. మంగళగిరిలో ఓడిపోయినప్పుడు బాధపడ్డానని.. కానీ గెలవాలనే లక్ష్యంతో కష్టపడి, అత్యధిక మెజార్టీతో గెలుపొందానని వెల్లడించారు. అందరూ వద్దన్నా కూడా కష్టమైన విద్యాశాఖ తీసుకున్నానని తెలిపారు. ఘన చరిత్ర ఉన్న వీఆర్ హైస్కూల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గాయకుడు ఎస్పీ బాలు వంటి వాళ్లు ఈ పాఠశాలలోనే చదివారని గుర్తు చేశారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటి వాళ్లు ఇదే పాఠశాల నుంచి వచ్చారన్నారు. మూతబడిన ఈ హైస్కూల్‌ను తిరిగి తెరిపించిన ఘనత మంత్రి నారాయణదే అన్నారు. నెల్లూరులో వీఆర్ మోడల్ పాఠశాలను లోకేశ్ ప్రారంభించారు. తరగతి గదులను, డిజిటల్ విద్యావిధానాన్ని, లైబ్రరీలో పుస్తకాలను లోకేశ్ పరిశీలించారు. ప్రతి తరగతి గదిలోని విద్యార్థులతో ముచ్చటించారు. క్రీడా మైదానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో క్రికెట్, వాలీబాల్ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. వ్యక్తిగతంగా తీసుకొని పాఠశాల ప్రారంభానికి నారాయణ తీవ్రంగా కృషి చేశారన్నారు. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు పాఠశాలను తాను దత్తత తీసుకున్నట్లు- చెప్పారు. పట్టుదల, క్రమశిక్షణతో ఏదైనా సాధించవచ్చన్నారు. సవాళ్లను స్వీకరించేందుకు అలవాటు పడాలని చెప్పారు. గత ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఓడిపోయా.. కసిగా పనిచేశా. ఐదేళ్లు కష్టపడ్డా.. దాని ఫలితమే ఎప్పుడూ రాని మెజారిటీతో గెలిచానని అన్నారు. అంతకుముందు పీ4 కార్యక్రమానికి ముందుకొచ్చిన పొంగూరు శరణి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డిని లోకేశ్ సత్కరించారు. వీఆర్ స్కూల్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'వీఆర్' హైస్కూల్ పేరు మార్చడంపై ఆయన అభ్యంతరం తెలిపారు. వీఆర్ విద్యా సంస్థలు తమ కుటు-ంబ పర్యవేక్షణలోనే ఉన్నాయని, స్కూల్ అభివృద్ధికి మున్సిపల్ మంత్రి సహకరిస్తే కార్పొరేషన్ స్కూల్ అవుతుందా? అని ప్రశ్నించారు.

గత వైకాపా ప్రభుత్వం కక్షతో మేనేజింగ్ కమిటీ- అధ్యక్ష పదవి నుంచి నన్ను తొలగించింది. వీఆర్ హైస్కూల్‌లో మున్సిపల్ కార్పొరేషన్ అనే పదం తొలగించాలి. కార్పొరేట్ విద్యా సంస్థగా మారిస్తే ఇబ్బందులు వస్తాయి. మంత్రి నారాయణ ప్రభుత్వ బడులను దత్తత తీసుకోవాలి. విద్యా సంస్థల ద్వారా ఎదిగాకే మంత్రి నారాయణ రాజకీయాల్లోకి వచ్చారు. కానీ, మా కుటుంబం మొదటి నుంచి రాజకీయాల్లోనే ఉందని ఆనం అన్నారు.

# మహిళా స్వయంసహాయక గ్రూపుల బీమా

## ప్రమాద బీమాపథకం పొడిగిస్తూ ఉత్తర్వులు



హైదరాబాద్: మహిళా స్వయం సహాయక సభ్యుల ప్రమాద బీమా పథకంపై తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సభ్యుల ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసింది. స్త్రీ నిధి ద్వారా బీమా అమలుని కొనసాగించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు- తర్వాత అమల్లోకి ప్రమాద బీమా వచ్చింది. ప్రమాదవశాత్తూ మరణించిన ÷ూఐఏ సభ్యులకు రూ.10 లక్షల వరకు బీమాని ప్రభుత్వం అందజేస్తోంది. కష్టకాలంలో కుటుంబాలకు భరోసాగా ప్రమాద బీమా ఉంటుంది. ఇప్పటికే 409 మందికి రేవంత్ ప్రభుత్వం ప్రమాద బీమా మంజూరు చేసింది. ప్రమాద బీమా ఇస్తున్న ధీమాతో ÷ూఐఏలో మహిళలు చేరుతున్నారు. ఇప్పటి వరకు 1.67 లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఈ నేపథ్యంలోనే ప్రమాద బీమాను

# ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తి

## మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

అనంతపురం: ఏపీలో ఎక్కడా లేని విధంగా ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తి చేశామని మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. సోమవారం ఉరవకొండలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్యని శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. ఉరవకొండ పట్టణానికి తాగునీరు అందించేందుకు జనవరి ఒకటోవ తేదీన తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభించామని మంత్రి పయ్యావుల కేశవ్ గుర్తుచేశారు. పనులు పూర్తి చేసి ప్రాజెక్ట్‌ని నేడు ప్రారంభించామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

రూ.22కోట్లతో కేవలం ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తిచేశామని తెలిపారు. ఆరోజే తాను చెప్పానని.. తనను గెలిపించిన ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని అన్నారు. ఈ రోజు ఏన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించానని చెప్పుకొచ్చారు. వైసీపీ నేత వై. విశ్వేశ్వర్ రెడ్డి ఒక అసమర్థుడని చెప్పడానికి ఇదే

# గర్భిణికి ఆర్మీ డాక్టర్ డెలివరీ

**రైల్వే ప్లాట్‌ఫామ్‌పైనే డెలివరీ పూర్తి**

**డాక్టర్‌ను అభినందిస్తూ పలువురు ప్రశంసలు**

లక్నో: ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీలో మనసుకు హత్తుకునే సంఘటన ఒకటి చోటు చేసుకుంది. రైల్వే స్టేషన్‌లో నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ఓ ఆర్మీ డాక్టర్ డెలివరీ చేశాడు. అది కూడా హెయిర్ క్లిప్, కత్తి ఉపయోగించి ఆమెకు డెలివరీ చేశాడు. సదరు మహిళ పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఓ గర్భిణి శనివారం పన్వేల్ - గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బరబంకీకి వెళుతోంది. రైలు ఝాన్సీ రైల్వే స్టేషన్‌కు సమీపిస్తున్న సమయంలో ఆమెకు నొప్పులు మొదలయ్యాయి.

ఈ విషయం రైల్వే అధికారుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలోనే ఓ లేడీ చెకింగ్ స్టాఫ్, ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలా గర్భిణికి సాయం చేయడానికి రంగంలోకి దిగారు. వీరితో పాటు మరికొంతమంది కూడా సాయం చేయడానికి ముందుకు వచ్చారు. గర్భిణిని ఝాన్సీ రైల్వే స్టేషన్‌లో కిందకు దింపారు. ఆలస్యం చేస్తే ఇబ్బంది అవుతుందని భావించిన డాక్టర్.. గర్భిణికి ప్లాట్ ఫామ్‌పైనే కాన్పు చేయటం మొదలెట్టాడు. ఓ హెయిర్ క్లిప్, కత్తి సాయంతో విజయవంతంగా ఆమెకు ఆపరేషన్ పూర్తి చేశాడు. దీంతో ఆ గర్భిణి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ ఫొటోలపై స్పందిస్తున్న నెటిజన్లు.. గర్భిణికి కాన్పు చేసిన ఆర్మీ డాక్టర్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక, రోహిత్ బచ్‌వాలా మీడియాతో మాట్లాడుతూ.. 'సరైన వైద్య పరికరాలు లేకపోవటంతో.. అందుబాటులో ఉన్న వాటితోటే డెలివరీ చేయాల్సి వచ్చింది. హెయిర్ క్లిప్, కత్తి సాయంతో డెలివరీ పూర్తయిందని చెప్పుకొచ్చాడు. అనంతరం తల్లీబిడ్డను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. హైదరాబాదీ అయిన ఆర్మీ డాక్టర్ రోహిత్ బచ్‌వాలాను ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మెచ్చుకున్నారు. రోహిత్ బచ్‌వాలా వృత్తికి సంబంధించి సమయస్ఫూర్తిని ప్రదర్శించారని, విధి నిర్వహణపట్ల తనకున్న నిస్వార్థమైన నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు. రోహిత్ బచ్‌వాలా ఈ నెల 5న ఝాన్సీలోని మిలిటరీ ఆస్పత్రిలో విధులు ముగించుకుని తన స్వస్థలం హైదరాబాద్‌కు వచ్చేందుకు ఝాన్సీ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ హైదరాబాద్‌కు వెళ్లే రైలు కోసం వేచి ఉండగా.. ఓ మహిళ పురిటి నొప్పులు భరించలేక అల్లాడుతుండటాన్ని గమనించి డెలివరీ చేశారు. ఎలాంటి పరికరాలు లేకున్నా కేవలం హెయిర్ క్లిప్, పాకెట్ నైఫ్‌తో డెలివరీ చేసి తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడారు. దాంతో వైద్యుడిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. తర్వాత తన రైలు రావడంతో డాక్టర్ రోహిత్ బచ్‌వాలా హైదరాబాద్‌కు బయలుదేరాడు. సమయానికి స్పందించి తల్లీబిడ్డల ప్రాణాలు నిలబెట్టిన ఆర్మీ డాక్టర్‌పై రైల్వే సిబ్బంది, ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా తాజాగా ఆయనను మెచ్చుకున్నారు.

# నీ కొడుకు అయితే ఇలాగే చేసే వాడివా?

**భగవంతుడిని ప్రశ్నిస్తూ యువకుడి సూసైడ్ నోట్**



సిరిసిల్ల,: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ముదిరాజ్ వీధికి చెందిన దీటి రోహిత్ (23) అనే యువకుడు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు ముందు రోహిత్ ఓ సూసైడ్ నోట్ రాసి ఉంచాడు. అందులో అతను వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొంటున్న బాధలు, విఫలమైన ఆశల గురించి విచారం వ్యక్తం చేశాడు. 'నీ కొడుకు అయితే వాని తలరాత ఇలానే రాస్తావా?' అంటూ భగవంతుడిని ప్రశ్నిస్తూ వ్రాసిన వాక్యం, నోటులోని కేంద్ర బిందువుగా నిలిచింది. ఈ మాటలు అతని జీవితంలోని నొప్పిని, అసహనాన్ని చాటిచెప్పుతున్నాయి. నా కలలు కూలిపోయాయి...అని.. ఆత్మహత్యా లేఖలో రోహిత్ పేర్కొన్నాడు.. జీవితం పట్ల గల ఆశలు తారుమారైనట్టు- తాను చెబుతున్నాడు. తాను పలు ప్రయత్నాలు చేసినా జీవితం విజయవంతంగా సాగలేదని, జీవించడానికంటే చనిపోవడమే తక్కువ నొప్పిగా అనిపిస్తోందని రాసుకున్నాడు. సూసైడ్ నోట్ చివర్లో తన తుది కోరికను కూడా వ్యక్తం చేశాడు. తన మృతదేహాన్ని వారణాసి (కాశీ) ఘాట్‌లలో దహనం చేయాలని కోరుకున్నాడు. ఈ వాక్యం అతని ఆధ్యాత్మికత, అంతిమ శరణాగతి పట్ల ఉన్న గౌరవాన్ని చూపిస్తుంది. ఇక.. సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రాథమికంగా ఇది వ్యక్తిగత కారణాలతో తీసుకున్న నిర్ణయంగా భావిస్తున్నప్పటికీ, మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన వేములవాడలోని యువతలో తీవ్ర కలకలాన్ని రేపింది. ఒక విద్యావంతుడు యువకుడు ఈ స్థాయిలో మానసికంగా విసిగిపోవడం చర్చనీయాంశమైంది. మానసిక ఆరోగ్యంపై సమాజం ఇంకా స్పష్టమైన చైతన్యం కలిగి ఉండాలన్న అవసరం స్పష్టమవుతోంది.

# గవర్నర్ పర్యటనతో పలువురు విద్యార్థి నేతల అరెస్ట్

వరంగల్: తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సోమవారం వరంగల్ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా కొంత ఉద్రిక్తత ఏర్పడింది. కాకతీయ యూనివర్సిటీ- 23వ స్నాతకోత్సవం సందర్భంగా పలువురు విద్యార్థి సంఘాల నేతలను ముందస్తుగా వరంగల్ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. గవర్నర్ పర్యటనను అడ్డుకుంటారన్న అనుమానంతో ఆదివారం అర్థరాత్రి పలువురు విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేశారు. వారిని కాకతీయ యూనివర్సిటీలోని పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేయడంతో వరంగల్ జిల్లాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు

# మామిడి రైతులకు ప్రభుత్వం అండ

**కొనుగోళ్లు చేసేలా పలు కంపెనీలకు ఆదేశం**



అమరావతి: మామిడి కొనుగోలుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రైతులకు నష్టం జరక్కుండా కొనుగోళ్లకు చర్ల చేపట్టింది. ఇందులో భాగంగా మామిడి కొనుగోళ్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిరోజూ సమీక్షిస్తున్నారు. ఇందుకోసం మూడు జిల్లాల కలెక్టరేట్లలో కమాండ్ కంట్రోల్ సెంటర్లను ముఖ్యమంత్రి ఏర్పాటు- చేశారు. 50వేల మందికి పైగా రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకున్నారు. రైతుల నుంచి పర్లే, ఆగ్రో, కోకోకోలా, పెప్సీ వంటి సంస్థలు.. మామిడి కొనుగోలు చేసేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మామిడి రైతులను ఆదుకునేందుకు రూ.130 కోట్లు విడుదల చేయాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలు మామిడి రైతుల విషయంలో సత్ఫలితాలను ఇస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలతో కేజీ రూ.12 చెల్లించి కొనుగోళ్లు చేస్తున్నారు. ఇప్పటి వరకూ చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో 3,08,261 మెట్రిక్ టన్నుల మేర మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూనిట్ల వారు కొనుగోలు చేశారు. మొత్తంగా ఈ సీజన్‌లో 3,75,000 మెట్రిక్ టన్నుల మేర మామిడి ఉత్పత్తి అవుతుందని అంచనా వేశారు. చిత్తూరు జిల్లాలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు చేశారు.

ర్యాంపులు , మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయాలు జరిగాయి. మొత్తం 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు అయ్యాయి. మామిడి రైతులకు అండగా ఉన్నామని మంత్రిఅచ్చన్నాయుడు అన్నారు. రైతులకు గత ప్రభుత్వం సరిగా ఆదుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వంమామిడిన మద్దతు ఇచ్చి కొనుగోలు చేస్తోందని అన్నారు.

## తోటలో దాచిన గంజాయి పట్టివేత

భద్రాచలం:అశ్వరావుపేట, దమ్మపేట మండలాల సరిహద్దు గ్రామమైన అచ్యుతాపురం సమీపంలోని ఓ ఆయిల్ పామ్ తోటలో సోమవారం ఉదయం భారీగా గంజాయి ప్యాకెట్లను పట్టుకున్నారు. రవాణాకు సిద్ధం చేసి దాచిటనట్లుగా గుర్తించారు. పక్కా సమాచారంతో దాడి చేసి పట్టుకున్నారు. ఆయిల్‌పామ్ తోటను ఆనుకొని ఉన్న పంట కాలువలో గుర్తుతెలియని వ్యక్తి 44 ప్యాకెట్ల గంజాయిని దాచి ఉంచాడు. ఆదివారం రాత్రి భారీగా వర్షం కురవడంతో.. కాలువలో ప్యాకెట్లు పైకి తేలాయి. ఉదయాన్నే తోటలోకి వచ్చిన యజమాని పంట కాలువలో ప్యాకెట్లను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అశ్వరావుపేట సీఐ నాగరాజు, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ప్యాకెట్లు- అక్కడికి ఎలా వచ్చాయి? ఎవరు తీసుకువచ్చారు అనే అంశాలపై విచారణ సాగిస్తున్నారు. వీటి విలువ సుమారు రూ.50 లక్షలు ఉంటుందని తెలిపారు.

## యువతని చంపి యువకుడి ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్: ప్రేమ వ్యవహారం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. తనను దూరంగా పెడుతోందన్నకోపంతో యువతని ప్రేమికుడు కత్తితో దారుణంగా హత్యచేశాడు. అనంతరం తనూ కత్తితో కోసుకున్నాడు. ఈ ఘటనలో యువతి ప్రాణాలు కోల్పోగా.. యువకుడు మృత్యువుతో పోరాడుతున్నాడు. ఈ ఘటన హైదరాబాద్ శివారులోని పటాన్‌చెరు డివిజన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రాపురం పీఎస్ పరిధిలోని బండ్లగూడ బాలాజీ నగర్‌లో యువతి రమ్య (23) కుటుంబసభ్యులు 8 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు. రమ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. గత మూడేళ్లుగా ఆ యువతి, ప్రవీణ్ అనే యువకుడు ప్రేమించుకుంటున్నారు. కులాలు వేరు కావడంతో వారి వివాహానికి యువతి తల్లిదండ్రులు అంగీకరించలేదు. ఈ నేపథ్యంలోనే గత కొంత కాలంగా రెండు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం యువతి తల్లిదండ్రులు పనికి వెళ్లిన సమయంలో ప్రవీణ్.. రమ్య ఇంటికి వచ్చాడు. పనులు ముగించుకొని యువతి తల్లిదండ్రులు ఇద్దరూ భోజనానికి ఇంటికి వచ్చే సరికి రమ్య, ప్రవీణ్ రక్తపు మడుగులో పడి ఉన్నారు. ప్రవీణ్ కొన ఊపిరితో ఉండడంతో బీరంగూడలోని ప్రైవేటు- ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీ-మ్ సాయంతో వివరాలు సేకరించారు. యువతిని హత్య చేసిన అనంతరం యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా? ఇంకేమైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

# తెలంగాణలో బిఆర్‌ఎస్‌కు దిక్కులేదు

**అందుకే సెంటిమెంట్ రెచ్చగొట్టే యత్నం**

**కెటిఆర్ తీరుపై మండిపడ్డ విప్ ఆది శ్రీనివాస్**



హైదరాబాద్: తెలంగాణలో ఇక పుట్టగతులు లేవని గ్రహించిన బిఆర్ఎస్ మరోమారు సెంటిమెట్ అస్త్రంతో ప్రజలను రెచ్చగొట్టే పనిలో పడిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన దెబ్బకు భారత రాష్ట్ర సమితి తెలంగాణ విలవిల్లాడుతోందని అన్నారు. దీంతో దిక్కుతోచక సెంటిమెంట్ అస్త్రాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితిని విమర్శిస్తే తెలంగాణను విమర్శించినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో బిహార్ తరహా సంస్కృతిని తీసుకువస్తున్నారని ఆక్షేపించారు. అయితే భారత రాష్ట్ర సమితి నేతల ఆటలు సాగవన్నారు. భారత రాష్ట్ర సమితి వద్ద ఉన్న అన్ని అస్త్రాలు అయిపోయాయని అందుకే తెలంగాణ సెంటిమెంట్‌ను ముందుకు తెచ్చారని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకరని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో చర్చకు రమ్మని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేస్తే కేటీఆర్ పారిపోయారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న కేటీఆర్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అసభ్య పదజాలంతో తిడుతూ మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. మంత్రిగా పనిచేసిన వ్యక్తికి మాట్లాడే తీరు రాకపోతే ఎలా అన్నారు. తిట్ల దండకం మేమూ చేయగలమని అన్నారు.

## చిన్నారి హత్యను ఛేదించిన పోలీసులు

జగిత్యాల: జగిత్యాల జిల్లా కోరుట్లలో చిన్నారి హితీక్ష (5) హత్య కేసులో మిస్టరీ వీడింది. చిన్నమ్మ మమతనే చిన్నారిని హతమా÷-చినట్లు పోలీసులు నిర్ధరించారు. తోడికోడలిపై కోపంతోనే ఐదేళ్ల చిన్నారి గొంతు కోసి ప్రాణాలు తీసినట్లు చెప్పారు. అనంతరం మృతదేహాన్ని బాత్రూమ్‌లో పడేసినట్లు- గుర్తించారు. నిందితురాలిని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కోరుట్లలోని స్థానిక ఆదర్శనగర్ కాలనీలో ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారి కొద్దిసేపటి తర్వాత సమీపంలోని ఓ ఇంటి స్నానాల గదిలో విగతజీవిగా కనిపించడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. మొదట ఆ ఇంటి యజమానిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. అతడికి ఫోన్ చేయగా తాను వరంగల్ జిల్లాలో ఉన్నట్లు- చెప్పారు. స్థానికంగా ఉన్న వారే హత్యకు పాల్పడి ఉండచ్చన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. శనివారం రాత్రి 11 గంటలకు ఎస్పీ అశోక్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని వేకువజామున

4 గంటల వరకు క్షుణ్ణంగా పరిశీలించారు. మృతురాలి ఇంటి వద్ద ఉన్న ఓ సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు జరిపారు. జాగిలాలు ఘటనా స్థలం నుంచి చిన్నమ్మ ఇంటికే వెళ్లి ఆగాయి. ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు చిన్నారిని ఆమె చిన్నమ్మే హత్య చేసినట్లు నిర్ధరించారు.

# తప్పులు లేకుండా ఓటర్ల జాబితా

## బూత్‌లెవల్ అధికారులతో బాధ్యత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్

విజయవాడ: దోషరహిత ఓటర్ల జాబితా రూపొందించడంలో బూత్ స్థాయి అధికారులదే కీలక పాత్ర అని పశ్చిమ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రవీంద్రరావు అన్నారు.

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, చీఫ్ ఎలక్టరల్ అధికారి, ఆదేశాల మేరకు సోమవారం 79-విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించిన బూత్ లెవెల్ అధికారులకు నగరంలోని పొట్టి శ్రీరాములు చల వాది ఇంజనీరింగ్ కాలేజీలో ఈనెల 11వ తేదీ వరకు నిర్వహించే శిక్షణా తరగతులను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఇఆర్వో) ఏ రవీంద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు దోషరహిత ఓటర్ల జాబితా కీలకమన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయాలని ,ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు లో ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలన్నారు. జాబితాలో మరణించినవారు, వలస వెళ్లిన వారి ఓట్ల తొలగింపు కు సంబంధించి క్షేత్రస్థాయిలో ఒకటికి రెండుసార్లు పూర్తిస్థాయి విచారణ అనంతరమే నిబంధన ల ప్రకారం చర్యలు తీసుకోవలసి ఉంటు-ందన్నారు. జాబితా రూపొందించడంలో ఎన్నికల నియమావళి పాటించవలసి ఉంటు-ందని అన్నారు. రోజుకు 50 మంది బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఇఆర్వో ఏ. రవీంద్ర రావు అన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి షేక్. ఇస్మాయిల్ , బిఎల్ ఓలు హాజరయ్యారు.

## జ్యోతి మల్హోత్రాకు కేరళ రాచమర్యాదలు

తిరువనంతపురం: పాకిస్థాన్ గూఢచారి జ్యోతి మల్హోత్రాకు సంబంధించిన వార్త మరోసారి జాతీయ స్థాయిలో రచ్చ చేస్తోంది. కేరళ రాష్ట్రంలో ఆమెకు రాచమర్యాదలు జరిగినట్లు-గా తాజాగా ఆర్టీఐ ద్వారా వెల్లడైంది. కేరళను ప్రపంచ పర్యాటక కేంద్రంగా ప్రోత్సహించడానికి ఎంపిక చేసిన 41 మంది ప్రభావశీలుల జాబితాలో జ్యోతి కూడా ఉండడం విశేషం. కేరళ ప్రభుత్వం ఆమెకు నిధులు సమకూర్చినట్లు-గా ఆర్టీఐ విచారణలో వెల్లడైంది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈమె పాకిస్థాన్‌కు గూఢచర్యగా పని చేసినట్లు-గా గుర్తించారు.



# నా దృష్టి అంతా కూలీ సక్సెస్‌పైనే


# అప్పుడు హీరోయిన్‌గా.. ఇప్పుడు స్పెషల్ సాంగ్‌లో!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న సినిమాల్లో ది రాజా సాబ్ కూడా ఒకటి. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. మామూలుగా అయితే ఈ సినిమా ఎప్పుడో రిలీజవాల్సింది కానీ మధ్యలో కొన్ని కారణాల వల్ల షూటింగ్ లేటైంది. ఇప్పుడు తిరిగి మళ్లీ పరిస్థితులు అనుకూలించడంతో రాజా సాబ్ ను వేగంగా పూర్తి చేసే పనిలో చిత్ర యూనిట్ బిజీగా ఉంది. హార్రర్ కామెడీ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఈ సినిమాపై అందరికీ భారీ అంచనాలున్నాయి. ప్రభాస్ తన కెరీర్లోనే మొదటి సారి ఈ జానర్ లో సినిమా చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉందని ఎప్పట్నుంచో అంటున్న సంగతి తెలిసిందే. రాజా సాబ్ లో స్పెషల్ సాంగ్ ఉందని తెలిసినప్పటి నుంచి అందులో ఏ హీరోయిన్ నటిస్తుందా అని తెలుసుకోవడానికి అందరూ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎంతోమంది స్టార్ హీరోయిన్ల పేర్లు కూడా వార్తల్లోకి వచ్చాయి. అయితే ఇప్పుడు రాజా సాబ్ లోని స్పెషల్ సాంగ్ చేయబోయే హీరోయిన్ గా మిల్కీ బ్యూటీ తమన్నా పేరు వినిపిస్తోంది. ఈ మధ్య వరుస పెట్టి స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఐటెం సాంగ్స్ కు కేరాఫ్ గా మారిన తమన్నా రాజా సాబ్ లో ప్రభాస్ తో కలిసి కాలు కదుపుతుందని అంటున్నారు. రాజా సాబ్ లోని స్పెషల్ సాంగ్ షూటింగ్ డేట్స్ కోసం చిత్ర యూనిట్ తమన్నాతో చర్చలు జరిపారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఇందులో నిజమెంతన్నది తెలియాలంటే రాజా సాబ్ మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. కాగా గతంలో ప్రభాస్ కు జోడీగా తమన్నా మూడు సినిమాల్లో నటించారు. రెబల్, బాహుబలి1, బాహుబలి2లో ప్రభాస్ కు జోడీగా నటించిన తమన్నా ఇప్పుడు ప్రభాస్ పక్కన స్పెషల్ సాంగ్ చేస్తుందని వార్తలు వస్తుండగా అందరికీ ఈ సాంగ్ పై ఇంట్రెస్ట్ పెరిగింది. ఇక రాజా సాబ్ సినిమా విషయానికొస్తే ఈ సినిమాలో ప్రభాస్ ను డైరెక్టర్ మారుతి వింటేజ్ లుక్ లో చూపించబోతున్నట్టు టీజర్ చూస్తే అర్థమవుతుంది. రాజా సాబ్ లో ప్రభాస్ సరసన మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయన్లుగా నటిస్తుండగా, సంజయ్ దత్ సినిమాలో కీలకపాత్రలో కనిపించనున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా డిసెంబర్ 5న రిలీజ్ కానున్నట్టు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు.

దర్శకుడు లోకేశ్ కనగరాజ్ భావోద్వేగం

కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, యంగ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'ఆగస్ట్ 14న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ సినిమాపై, అభిమానులో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ సినిమాలో రజనీకాంత్ ఓ మాస్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నారు. యాక్షన్, ఎమోషనల్ అంశాలతో కూడిన ఈ కథకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఇప్పటికే రిలీజ్ అయిన టైటిల్ రివీల్ వీడియోలో రజిని లుక్ సంచలనంగా మారింది. ఇక తాజాగా లోకేశ్ చేసిన వ్యాఖ్యలు భావోద్వేగానికి లోనయ్యేలా ఉన్నాయి.

రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన లోకేశ్ కనగరాజ్.. 'గత రెండేళ్లుగా నాకు 'కూలీ' తప్ప మరే విషయంపై ధ్యాస లేదు. నా కుటుంబం, స్నేహితులు, వ్యక్తిగత జీవితమంతా పక్కనపెట్టి.. నేను పూర్తిగా ఈ సినిమాకు అంకితమయ్యాను. నా 36, 37వ పుట్టినరోజులను కూడా జరుపుకోలేదు. ప్రజంట్ నాకు అలాంటి జ్ఞాపకాలు అవసరం అనిపించడం లేదు. నా సుదీర్ఘ ప్రయాణంలో ఇదొక కీలకమైన దశ. రజనీసార్ సినిమాను పూర్తి ఫోకస్‌తో చేయాలన్నది నా ఏకైక లక్ష్యం. ఎందుకంటే 'విక్రమ్' తర్వాత 'లియో' చిత్రాన్ని తక్కువ టైం లో పూర్తి చేయాలన్న ఆలోచనతో, కొన్ని ముఖ్యమైన అంశాలు పట్టించుకోలేదు. అందుకే ఈసారి మాత్రం ప్రతి చిన్న విషయాన్ని పర్ఫెక్షన్‌తో చేయడమే లయంగా పనిచేశాను' అంటూ తెలిపారు. ఇక 'కూలీ' కోసం లోకేశ్ కనగరాజ్ చేసిన త్యాగం, అతని డెడికేషన్ చూసిన తర్వాత, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలు మరింత పెరిగాయి.




## కింగ్డమ్ రిలీజ్‌కు సిద్ధం

టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'కింగ్డమ్'. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఓ ఇంటెన్స్ యాక్షన్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్, గ్లింప్సెస్ చూసిన ప్రతి ఒక్కరికీ ఆయనలో కొత్త యాంగిల్ కనిపిస్తోంది. ఈ పాత్ర కోసం విజయ్ భారీగా ట్రాన్స్‌ఫర్మ్ అయినట్టు- సమాచారం. అతని పెర్ఫార్మెన్స్ ఈసారి మరో లెవెల్‌లో ఉండనుందట. ఇక భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా.. ఇటీవల వరుస వాయిదాలు తీసుకుంటూ వచ్చిన 'కింగ్డమ్', ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది. ఇప్పటికే రిలీజ్ వాయిదాల కారణంగా నిరాశ చెందిన ఫ్యాన్స్ ఇప్పుడు ఊపిరి పీల్చు కుంటు- న్నారు. మొత్తనికి 'కింగ్డమ్' మూవీ, ఇప్పుడు దూసుకెళ్లేందుకు సిద్ధమైంది. అభిమానులకూ, బాక్సాఫీస్‌కి ఇది మంచి ఉత్సాహం కలిగించే సినిమా కావొచ్చని ఇండస్ట్రీలో జోరుగా చర్చ సాగుతోంది.




## మళ్లీ టీవీ షోల్లో పాల్గొంటున్న స్మృతి ఇరానీ

మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ.. మళ్లీ టీవీ షోల్లో నటిస్తోంది. రాజకీయాల్లోకి రాకముందు .. క్యోంకి సాస్ బీ కబీ బహు తి .. ట-వీ సీరియల్‌లో స్మృతి నటించేది. అయితే ఫుల్ టైం రాజకీయాల్లోకి వచ్చాక ఆమె ఆ షోకు బ్రేక్ వేసింది. ఇప్పుడు మళ్లీ క్యోంకి సాస్ బీ కబీ బహు తీ షోలో నటిస్తోంది. దానికి సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. క్యోంకి సాస్ బీ కబీ బహు తీ సీరియల్ 2000 నుంచి 2008 మధ్య ప్రసారమైంది. ఏడేళ్ల పాటు- వరుసగా ఆ సీరియల్ నెంబర్ వన్ స్పాట్‌లో ఉన్నది. తులసీ వీర్వాని పాత్రలో స్మృతి ఇరానీ నటిస్తోంది. ఫస్ట్ లుక్ డ్రెస్సులో.. స్మృతి మెరూన్ రంగు చీరలో ఉన్నది. జరీ పట్టు- బోర్డర్ ఉన్న చీరను ఆమె ధరించింది. చాలా



పెద్ద సైజులో ఉన్న ఎరుపు రంగ బొట్టు- పెట్టు- కున్నది. బంగారు ఆభరణంతో పాటు- బ్లాక్ బీడ్ మంగళసూత్రాన్ని ఆమె ధరించింది. వీ ద వుమెన్ షోలో బర్కా దత్త, కరణ్ జోహార్ తో మాట్లాడుతూ తన పాత్ర గురించి ఆమె తెలిపారు. క్యోంకి సాస్ బీ కబీ బహు తీ షోలో నటించాలన్న ఒప్పందం ఉందని, 2014లో మళ్లీ ఆ సిరీయల్ చేయాలన్న ఒప్పందం ఉంది అని, కానీ పార్లమెంట్‌కు ఎన్నిక కావడం వల్ల టీ-వీ షో ఒప్పందాన్ని బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు. కేంద్ర మంత్రిగా ప్రమాణం చేయాలని పీఎంవో ఆఫీసు నుంచి కాల్ రాగానే తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు- ఆమె వెల్లడించారు. టీ-వీ, సినిమాల్లో నటించడం కన్నా.. దేశానికి సేవ చేయడం గొప్ప విషయం అవుతుందని రిషి కపూర్ చెప్పిన మాటల్ని ఆమె గుర్తు చేశారు.

## సినిమా బిజీలో వ్యక్తిగత జీవితం కోల్పోతున్నా

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ఆవేదన

పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా వెలుగొందుతున్న అందాల నటి రష్మిక మందన్న. ఇటీవల ఈ ముద్దుగుమ్మ నటించిన ప్రతి సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది. అయితే కెరీర్‌లో అగ్రస్థాయికి చేరుకున్నా, దాని వెనక తన వ్యక్తిగత జీవితంలోచేసిన త్యాగాలు, ఎడబాటు- గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయింది. రష్మిక ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నేను దాదాపు ఏడాదిన్నరగా మా ఇంటికి వెళ్లలేకపోయాను. నా చెల్లి ఇప్పుడు 13 ఏళ్లు. ఆమెతో గడిపే అమూల్యమైన క్షణాలను కోల్పోతున్నానని ఎప్పుడూ బాధగా అనిపిస్తుంది. నాకు ఆమెకి 16 ఏళ్ల తేడా. అయినా, మా మధ్య అనుబంధం చాలా బలంగా ఉంది. ఒక్కోసారి శని, ఆదివారాలు ఇంట్లో ఉండాలనిపిస్తుంది... సెలవు దొరక్క ఏడుపొస్తుందని బాధపడింది. కేవలం కుటుంబం మాత్రమే కాదు, స్నేహితుల నుండి కూడా దూరం అయ్యాను. ఒకప్పుడు చిన్న చిన్న ట్రిప్స్‌కు, పార్టీకి నన్ను పిలిచే స్నేహితులు ఇప్పుడు కాల్ చేయడం మానేశారు. ఎందుకంటే, ఆవిడ బిజీగా ఉంటు-ంది అనే భావన వాళ్లలో నెలకొందని నేను ఫీలవుతున్నాను. నిజానికి వాళ్లతో పాటు- గడిపే క్షణాలు జీవితానికి చాలా అవసరం. కానీ ఈ బిజీ షెడ్యూల్ కారణంగా వాళ్లను మిస్ అవుతున్నాను. తన తల్లి చెప్పిన మాటలని కూడా రష్మిక గుర్తు చేసుకుంది. మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది . జీవితంలో రెండు దారులు ఉంటాయి. ఒకటి కెరీర్, మరొకటి వ్యక్తిగత జీవితం. రెండింటినీ బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం. కానీ నేనైతే రెండు వైపులా సమంగా వెళ్తానని నమ్మే మనస్తత్వం ఉన్న వ్యక్తిని. కానీ నిజంగా ఇది ఎంత కష్టం అనేది ఇప్పుడు అనుభవిస్తున్నాను అని రష్మిక పేర్కొంది. ప్రస్తుతం రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. బాలీవుడ్‌లో ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'తామా', తెలుగులో 'ది గర్ల్‌ఫ్రెండ్', 'మైసా' చిత్రాలు చేస్తుంది. అయితే రష్మిక కామెంట్స్‌పై నెటిజన్స్ తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. స్టార్స్ కూడా మనలానే మానవులే... వాళ్లకూ కుటుంబాలుంటాయి, బాధలుంటాయి' అంటూ పలువురు ఎమోషనల్ కామెంట్లు- పెడుతున్నారు.



## కాంతారా..ప్రీక్వెల్ పోస్టర్ రిలీజ్




కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా దేశ వ్యాప్తంగా ప్రభంజనం సృష్టించింది. ఇప్పుడు ఈ చిత్రానికి ప్రీక్వెల్‌గా ఓ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. అయితే కన్నడ స్టార్ హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు సర్‌ప్రైజ్ అందించింది 'కాంతార: ఏ లెజెండ్ – చాప్టర్ 1' సినిమా బృందం. చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుందని తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో రిషబ్ లుక్ అదిరిపోయేలా ఉంది. వరాహస్వామి గర్జిస్తే ఎలా ఉంటుందో... అలా తాజా పోస్టర్‌లో వీరోచితంగా రిషబ్ శెట్టి కనిపించారు. ఈ లుక్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రిషబ్ ముఖం పూర్తిగా కనిపించలేదు. కానీ తాజాగా రిలీజ్ చేసిన బర్త్‌డే పోస్టర్‌లో మాత్రం ఆయన పవర్‌ఫుల్ లుక్‌తో ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించారు. ఇది అసలు సిసలైన ఫస్ట్ లుక్ అని అభిమానులు భావిస్తున్నారు. 'కాంతార' తొలి భాగం రిలీజైనప్పుడు ఈ సినిమాని పాన్ ఇండియాగా రిలీజ్ చేయాలనే ఆలోచన రిషబ్‌కి లేదు. కానీ కన్నడలో ఘన విజయం సాధించిన తర్వాత తెలుగు, తమిళ, హిందీ సహా ఇతర భాషల్లో విడుదలై సంచలనం రేపింది. అదే విజయంతో ప్రీక్వెల్‌కు శ్రీకారం చుట్టారు. హోంబలే ఫిలింస్ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2 గాంధీ జయంతి)న విడుదల కానుంది. సినిమాను కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఇది కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద రిలీజ్ అని పేర్కొంటున్నారు.

ఈ ప్రీక్వెల్ సినిమాకు రిషబ్ శెట్టే దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ సినిమాలను నిర్మించిన హోంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సంగీతాన్ని అజనీష్ లోక్‌నాథ్ అందిస్తున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,